ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Redg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్ · గోరాశాస్త్రి

సంపుటి 11 : సంచిక 248 * సికిందరాబాద్ 16—6—1971 బుధవారం * 6 పైసలు 13 పైసలు

ఆంధ్రభూమి చందాలేఖ

	ధనిక పేజీలు ద్వారా	పొడి ద్వారా	తపాలా ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-85
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

ప్రచురణకర్తలు కర్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

112395

పంజాబ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తూ అధికార ప్రకటన

గవర్నర్ పవాతే నివేదికపుస్కారించి కేంద్ర ప్రభుత్వ చర్య

న్యూఢిల్లి, జూన్ 15 (యు. ఎన్. ఐ)

రాజ్యాంగ బద్ధమైన పరిపాలనా యంత్రాంగం విచ్ఛిన్నమైనట్టుగా గవర్నరు శ్రీ డి.సి. పవాతే పంపిన నివేదికను పురస్కరించుకొని పంజాబ్ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు నేడు జారీ అయినవి.

రాజ్యాంగంలోని నిర్దిష్ట సూత్రానికి అనుగుణంగా ఈ ఉత్తర్వులపై రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి సాయంత్రం సంతకం చేసారు.

శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ మంత్రివర్గం రాజీనామా చేసినతరువాత ఏ పార్టీకీ పార్లమెంటరీ సంఖ్యాబలం కానీ, రాష్ట్రంలో సుస్థిరమైన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలిగిన స్థితిలో లేదని రాష్ట్రపతికి పంపిన నివేదికలో పేర్కొన్నారు.

శ్రీ బాదల్ రాజీనామా జేయడానికి గత బుధవారంనాడు పంజాబ్ విధాన సభను గవర్నర్ శ్రీ పవాతే రద్దుచేసారు.

రాష్ట్ర విధానసభకు ఎన్నికలు వచ్చే సంవత్సరాంతంలో జరుపవలసి ఉంటుంది.

1967 జనరల్ ఎన్నికల తరువాత పంజాబ్‌లో రాష్ట్రపతిపాలనవిధించడానికిది రెండవ పర్యాయం. 1950 నుండి ఇప్పటికి ఆరవది పర్యాయం అనుబంధరాష్ట్రాలనికిది నాలుగవ పర్యాయం.

రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనాధికారాన్ని కేంద్రం చేజిక్కించుకోడానికిది 26 వ పర్యాయం. ప్రస్తుతం గుజరాత్, నాగాలాండ్, మణిపూర్, కేంద్రపాలిత ప్రాంతాలు రాష్ట్రపతి పాలనలో ఉన్నవి.

మొత్తం దేశంలో తాజాగా రాష్ట్రపతి పాలన క్రిందికి వచ్చిన తొలి రాష్ట్రం పంజాబ్.

పంజాబ్ రాష్ట్ర గవర్నర్ నివేదిక, రాష్ట్రపతి ఉత్తర్వు ప్రతులను లోక్‌సభలో నివేదిస్తారు.

నివేదికను, "నాకు అందినతదితరసమాచారాన్ని పరిశీలించినపిమ్మట. రాజ్యాంగ బద్ధమైన రీతిలో పంజాబ్‌లో పరిపాలన కొనసాగజాలదని నాకు నమ్మకం కలిగినది" అని రాష్ట్రపతి ఉత్తర్వు పేర్కొంటున్నది.

రూపాయి విలువ తగ్గింపునకు ఒత్తిడి లేదు

రాజ్యసభలో మంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లి జూన్ 15 (యు. ఎన్. ఐ)

రూపాయి విలువను ఇంకా తగ్గించవలసినదిగా ప్రపంచ బ్యాంకు ఒత్తిడి తెస్తున్నదనే వివరణం వాస్తవం కాదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

5 లక్షల మంది శరణార్థులకుమాత్రమే సౌకర్యాల కల్పన

పశ్చిమబెంగాల్ సోమత నాహర్ ప్రకటన

కలకత్తా, జూన్ 15 (యు ఎన్.ఐ)

ఐదు లక్షలమంది శరణార్థులకు మాత్రమే పశ్చిమ బెంగాల్‌లో సౌకర్యాలు కల్పించగలమని ఉపముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ నాహర్ చెప్పారు.

"మాకు సంబంధించినంతవరకు శరణార్థులు విదేశీయులే" అని ఆయన అన్నారు.

2 జోన్లు తొలగింపు మేఘాలయ బడ్జెట్

షిల్లాంగ్, జూన్ 15 (యు.ఎన్.ఐ)

రెండు కోట్ల 83 లక్షల రూపాయలలోటు బడ్జెటును మేఘాలయ ఆర్థిక మంత్రి శ్రీ బి. బి. లింగోడో నేడు విధాన సభలో ప్రవేశపెట్టారు.

గవర్నర్ పవాతేపై కేంద్రం ఆగ్రహం

విధానసభను రద్దుచేయడం క్రమవిరుద్ధమని తాఖీదు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లి, జూన్ 15

కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించకుండా పంజాబ్ విధానసభను రాష్ట్ర గవర్నర్ శ్రీ డి.సి పవాతే రద్దుచేయడం కేంద్రానికి ఆగ్రహం కలిగించినది.

రాష్ట్రపతి నిర్దేశించవలసిన అధికారాన్ని గవర్నర్ తనకైతానుగా చేపట్టడాన్ని ఆక్షేపిస్తూ కేంద్రం ఆయనకు లేఖ వ్రాసినది.

రాజకీయ విజ్ఞతను పాటించకుండా తప్పుచేసిన గవర్నర్ చేసినపనిపట్ల రాష్ట్రపతి ఆమోదించడం మంచిదా కాదా అనే విషయం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు.

విధాన సభను రద్దుచేసి ఆ విషయం రాష్ట్రపతికి నివేదించడానికి మాత్రమే ముందుగానే రాష్ట్రపతికి అట్టి సిఫార్సు చేసి ఉండవలసిన ఆ లేఖలో వివరించారు.

గవర్నర్ చేసిన చర్య రాజ్యాంగ సంప్రదాయాలకు విరుద్ధమని కేంద్రం స్పష్టపరిచింది

కేంద్రం పంపిన ఈ లేఖ గవర్నర్‌పై అభిశంసన అని, అన్యాపదేశంగా ఆయన రాజీనామా కోరటమే అని రాజకీయవర్గాలు భావిస్తున్నారు.

మేఘాలయ సరిహద్దు గ్రామాల నుండి ప్రజల తరలింపు

పాక్ సైనికుల కాల్పుల దృష్ట్యా ప్రభుత్వ చర్య

షిల్లాంగ్ జూన్ 15 (పి టి ఐ)

గత మూడు వారాలుగా పాకిస్తాన్ సైనికుల మధ్య జరిగిన కాల్పులు జరుపుతున్న దృష్ట్యా మేఘాలయ సరిహద్దులోని 64 గ్రామాలకు చెందిన సుమారు 26 వేలమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు వారికి కూడా సౌకర్యాలు కల్పిస్తున్నట్టు మేఘాలయ ఆర్థిక మంత్రి తెలిపారు.

మద్రాస్‌లో కలరా వ్యాపించే ప్రమాదం

మద్రాస్, జూన్ 15 (పి టి ఐ)

మద్రాస్ నగరంలో కలరా వ్యాపించే ప్రమాదం ఉన్నదని, కాబట్టి ప్రజలు జాగ్రత్త వహించటం తీసుకోవాలనీ కార్పొరేషన్ ఆరోగ్యశాఖ అధికారి నేడు సూచించారు.

ఆంధ్ర నదేశకు వచ్చి శరణార్థులకు లేమిళనాడు సరిహద్దులలో నివాస సౌకర్యాలు కల్పించవచ్చునీ, దానివల్ల కలరా వ్యాపించే ప్రమాదం ఉన్నదనీ ఆయన అన్నారు.

సైకిళ్లు పైర్ల ధరలు పెంచితే, కంట్రోలును ప్రభుత్వ యోచన

న్యూఢిల్లి, జూన్ 15 (యు ఎన్.ఐ)

సైకిళ్ళ టైర్ల ధరలను ఒకవేళ ఉత్పత్తిదారులు పెంచే గనుక అలా పెంచిన అదుపు చేసే విషయమై ప్రభుత్వం యోచిస్తుందని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా పారిశ్రామిక అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ తెలియజేసారు.

డన్‌లప్ ఇండియా సంస్థ సైకిల్ టైర్ల ధరలను ఇటీవల బదు రూపాయల 8వ పైసల నుండి అయిన్నర రూపాయలకు పెంచినదని శ్రీ ఎ. కె. బాజ్‌పేయి గుర్తు చేయగా ధరలను పెంచే విషయంలోకంపెనీలు ప్రభుత్వాన్ని సంప్రదించవలసిన అవసరంలేదని మంత్రి చెప్పారు.

27వ తేదీన తమిళనాడులో రసన దినం

మద్రాస్, జూన్ 15 (పి టి ఐ)

తమిళనాడు, పైనూర్ రాష్ట్రాల పరిధిగల "కావేరీ నదీ జలాల వివాదం విషయములో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపట్ల నిరసనగా ఈనెల 27వ తేదీన తమిళనాడులో నిరసనదినాన్ని జరుపుతారు

విధానసభలోని అన్ని పార్టీల నాయకులతో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్ణయించారు.

27 వ తేదీన రాష్ట్రమంతటా నిరసన సభలు, ఊరేగింపులు జరుపుతారు.

పార్టీల విచక్షణలేకుండా తమిళనాడులోని అన్నిపార్టీల శాసనసభ్యులూ ఢిల్లీలోని ప్రధాని నివాస గృహంవరకు ఊరేగింపుగా వెళ్ళి మెమొరాండాన్ని సమర్పిస్తారు.

తాత్కాలిక సహాయంపై నేడు సంప్రదింపులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 15

తాత్కాలిక సహాయం మొదలైన వివరాలపై ఎన్ ఈ పోల ప్రతినిధులతో అర్థశాఖ మంత్రి శ్రీ విజయభాస్కర్‌రెడ్డి చేపట్టనున్నారు

తాత్కాలిక సహాయం, ఇంటిఅద్దె అలవెన్సు, సిటీ కంపన్సేటరీ అలవెన్సుక్రింద ఐదున్నరకోటి రూపాయలమేర అదనంగా లభింపచేయడానికి ప్రభుత్వం సమ్మతించినట్టు తెలుస్తున్నది

తాత్కాలిక సహాయం ఇంటిఅద్దె అలవెన్సు సిటీ అలవెన్సులలో దేనిక్రింద ఎంత లభింపచేయాలనివిషయంపై సిబ్బంది నాయకులుకూడా ఒక అభిప్రాయానికిరావలసి ఉన్నట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు చైనా సహాయం

ఇస్లామాబాద్, జూన్ 15 (రాయిటర్)

60 కోటి 50 లక్షల రూపాయలవిలువగల వస్తువులను సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్‌కు తోడ్పడడానికి చైనా అంగీకరించినట్టు పాక్ వర్తకి తెలిపినది

పాకిస్తాన్ తనకుబదే దిగుమతి చేసుకోవలసి ఉన్న దాన్ని వస్తువులను చైనా అందజేస్తుందనీ, ఆ వస్తువుల జాబితాను ఇంకా రూపొందించవలసి ఉన్నదనీ ఆ పత్రిక తెలిపినది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన శ్రీ కె. పి. పలే. నరసింహంచేత రాష్ట్ర గవర్నరు శ్రీ భండూభాయ్ దేశాయ్ ఈనెల 15న ప్రమాణ స్వీకారం చేయించినప్పటి దృశ్యం

బంగ్లాదేశ్ శరణార్థుల బాధ్యత ప్రపంచ రాజ్యాలన్నింటికీ తప్పదు

పార్లమెంటు చర్చకు సమాధానమిస్తూ ప్రధాని ఇందిర స్పష్టీకరణ

న్యూఢిల్లి, జూన్ 15 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యను ఎదుర్కొనడానికి భారతదేశం శక్తివంచన లేకుండా కృషిచేయగలదని, అయితే ప్రపంచదేశాలు తమబాధ్యతలు నిర్వర్తించకుండా తప్పించుకుపోకూడదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాజ్యసభలో ప్రకటించారు

లక్షల మంది శరణార్థులు భారతదేశం వలస రావడం వల్ల ఏర్పడిన సమస్యలపై రాజ్యసభలో నేడు మూడు గంటలసేపు జరిగిన చర్చలో జోక్యం చేసుకుని శ్రీమతి గాంధీ 20 నిముషాల సేపు ప్రసంగించారు

ప్రపంచ దేశాల నుండి సహాయం అందినా అందకపోయినా యీ ప్రాంతంలో (బంగ్లాదేశ్) శరణార్థులను ప్రపంచ దేశాలు ఆదుకోవించక తప్పదని శ్రీమతి గాంధీ అన్నారు

ప్రస్తుతం విదేశాలలో పర్యటిస్తున్న మంత్రులు కాని, అధికార అనధికారులు కాని "బిచ్చమెత్తడానికి వెళ్ళలే"దని శ్రీమతి గాంధీ ఉద్ఘాటించారు. ఇట్టి అభిప్రాయంస్థిరంగా ఉండడానికికొందరుయత్నించడాన్ని ఆమె విమర్శించారు ప్రపంచ దేశాలు, తమ బాధ్యత ఏమిటో చెప్పడానికి మన మంత్రులు వెళ్ళారు అనలు సమస్య పూర్వాపరాలేమిటో వారికి వివరించి చెప్పాలి అని ఆమె అన్నారు

ఈ దిశగా మన కృషి కొంత వరకు ఫలించినది. వివిధ దేశాలలోని పత్రికలు యీ సమస్యను గూర్చిన యథార్థ వార్తలను వ్యాఖ్యానాలను ప్రచురిస్తున్నాయి. వారివైఖరిలో కొంత మార్పు కనిపిస్తున్నది అని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్‌కు రాజకీయ పరిష్కారం కావాలని భారత దేశం చెబుతున్నదంటే, బంగ్లాదేశ్‌కు, లేక అక్కడి స్వాతంత్ర్య పోరాటం కొనసాగిస్తున్న వారికి ప్రజాస్వామిక విలువలకు మృత్యువును కోరడం లేదని ఆమె స్పష్టం చేసారు.

సకాలంలోనే అగ్రరాజ్యాలు పాకిస్తాన్‌పైన ఒత్తిడి తీసుకువస్తే రాజకీయ పరి

(మిగతా 6వ పేజీలో)

బిలాస్‌పూర్ జిల్లాలో శరణార్థుల శిబిరాల ఏర్పాటుకు యత్నాలు

భోపాల్, జూన్ 15 (పి. టి. ఐ)

బంగ్లాదేశ్ శరణార్థుల కోసం బిలాస్‌పూర్ జిల్లాలో కొత్త శిబిరాలు ఏర్పాటు చేయవలసిందని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది.

శిబిరాలకు అనుకూలమైన పదేశాన్ని నిర్ణయించేందుకు త్వరలో కేంద్ర ప్రభుత్వం అధికారులు బిలాస్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు

రాష్ట్రపతి గిరి ఢిల్లీ చేరిక

న్యూఢిల్లి, జూన్ 15 (యు ఎన్ ఐ)

ఉమ్మడి సమావేశాలలో కొన్నాళ్ళపాటు విశ్రాంతి తీసుకున్న అనంతరం రాష్ట్రపతి వి. వి. గిరి నేటి సాయంత్రం ఇక్కడికి తిరిగివచ్చారు

ప్రభుత్వోద్యోగులకు సమ్మెహక్కు పరిరక్షణ ఆచరణ సాధ్యంకాదు

రాజ్యసభలో మంత్రి రామస్వామి వెల్లడి

న్యూఢిల్లి, జూన్ 15 (యు ఎన్ ఐ)

ప్రభుత్వోద్యోగులపై మద్య నిషేధం అమలు పరచడం సాధ్యం కాలేదని నేడు రాజ్యసభలో కేంద్ర విద్యా, సాంఘిక సంక్షేమ డిప్యూటీమంత్రి శ్రీ కె.ఎస్.రామస్వామి ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానమిస్తూ చెప్పారు

ప్రభుత్వోద్యోగులకు మద్య నిషేధం విధించాలని కేంద్ర మద్యనిషేధకమిటి చేసిన సూచనను న్యాయశాఖ పరిశీలనకు పంపించారనీ అయితేఇటువంటిసిఫారస్సు వర్తింపజేయడానికి చియహాల్సి నవరించడం పిలుతాదని ఆ శాఖ తెలిపినట్టు మంత్రి చెప్పారు

1970-71 సంవత్సరంలో జాతీయ సమైక్యత కమిటీల ఏర్పాటు చేసి కార్యక్రమాలను అమలు జరుపడానికి 61 విశ్వవిద్యాలయాలు అంగీకరించినట్టు మంత్రి శ్రీ రామస్వామి చెప్పారు.

దౌత్యసిబ్బంది తరలింపు సమస్యపై అంగీకార సాధనకు తిరిగి కృషి

న్యూఢిల్లి, జూన్ 15 (పి.టి.ఐ)

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషన్ తాలూకు సిబ్బందిని కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ సిబ్బంది తరలింపు విషయంలో ఏర్పడిన వివాదాలను తొలగించేందుకు తరిగి ప్రయత్నాలు పారంభమైనట్టు తెలుస్తున్నది

పాకిస్తాన్ ప్రభుత్వంతో తగ్గింపులు చేసుకొని బంగ్లాదేశ్ రాష్ట్ర సిబ్బందిగా వ్యవహరిస్తున్న పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషన్‌కు చెందిన 10 మంది బంగ్లా ఉద్యోగులవిషయంలో ఉత్పన్నమైన వివాదాన్ని పరిష్కరించడానికి స్వీడ్లంతో ప్రభుత్వం తన పక్షాన జరిపిన తరిగి ఉపయోగిస్తున్నది

కలకత్తాలోని పాక్ కొత్త డిప్యూటీ హైకమిషనర్ మొహిదీమహమ్మద్ మాజీ ఉద్యోగులను కలుసుకొని, వారి అభిప్రాయాలు తెలుసుకోవడానికి అవకాశం కల్పించాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. ఆ ఉద్యోగులను స్వీడ్ మధ్యవర్తి అడగబోయే ప్రశ్నల పట్టిక గురించి భారత పాకిస్తాన్‌లు అంగీకరించినట్టు తెలుస్తున్నది

నరికొత్త ప్రయత్నాలపై చర్చలు జరిపేందుకు ఢాకా స్వీడన్ రాయబారి డాక్టర్ ఫర్ లేక్, పాకిస్తాన్ హైకమిషనర్ సయీద్ హైదర్ నిన్న విదేశీవ్యవహారాల మంత్రిత్వ శాఖకు వచ్చారు. స్వీడ్ దౌత్య ప్రతినిధి ఒకరు త్వరలో కలకత్తా వెళతారని భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులు అపలసంఖ్యలో భారత దేశానికి రావడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిగురించి ప్రపంచదేశాలకు వివరించడానికై కేంద్రప్రభుత్వం దౌత్యరంగంలో జరుపుతున్న ప్రయత్నాలలో భాగంగా మరికొందరు మంత్రులు విదేశాలు సందర్శించ నున్నారు

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్, ఉక్కు పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్, రాజస్థాన్ మంత్రి శ్రీ బర్కత్ అలీలో కూడిన ప్రతినిధి వరం పశ్చిమాసియా, ఇతర అభివృద్ధి దేశాలు సందర్శిస్తారు.

గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ వి సి. ఒక ఇతర కార్యక్రమాలకై స్కాండినేవియా దేశాలు సందర్శించినపుడు బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యపై అక్కడి నేతల నాయకులతో చర్చలు జరుపుతారు

శరణార్థుల సమస్య వివరణకై విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, ఉక్కు పరిశ్రమలశాఖమంత్రి శ్రీ మొహమ్మద్ మంగళం ధాత్ విమానయానశాఖమంత్రి యాదవ్ రాణా గే విద్యాశాఖమంత్రి శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రస్తుతం విదేశాలలో పర్యటిస్తున్నారు

బంగ్లా శరణార్థులను స్వదేశానికి పంపడానికి సమితి తోడ్పాటు

కలకత్తా, జూన్ 15 (యు ఎన్ ఐ)

తూర్పు బంగాలేనుండి వచ్చిన శరణార్థులను వారి స్వస్థలాలకు ఎంతవీలయితే అంతమేరకు తగ్గించడం తాత్కాలికంగా తర్వాత శాశ్వతంగా పునరావాసం కల్పించడానికి సహకరించడమే లక్ష్యంగా శరణార్థుల వ్యవహారాల సమితి హైకమిషనర్ శ్రీ సదరుద్దీన్ అగాఖాన్ నేడిక్కడ అన్నారు.

ఈ సమస్య భారతదేశంలోను, తూర్పు బెంగాల్‌లోను కార్యకలాపాలు నిర్వహిస్తుండ దానికి సంబంధించిన పథకాలతో పాటుపడుతుందనీ ఆశిస్తున్నవి

ఈ కార్యక్రమంలో తొలి దశగా, సమితి హైకమిషనర్ పదవినిచేసిన తాతకు సంప్రదించి స్వదేశానికితిరిగివచ్చే శరణార్థులకు స్వాగతమిచ్చే కేంద్రాలతో ఆయన సంబంధాలు శీఘ్రపరచుకొంటారు.

పెద్దిరెడ్డి పిలుపునకై చెన్నారెడ్డి ఇంటికి బ్రహ్మానందరెడ్డి రాక

హైదరాబాద్, జూన్ 15 (యు.ఎన్.ఐ.)

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ యం. చెన్నారెడ్డి ఇంటికి వెళ్ళి ఆయనను కలసుకున్నారు

రాజకీయంగా ప్రత్యర్థులైన వారిద్దరి సమావేశానికి రాజకీయాలతో సంబంధం లేదు

ఈనెల 16వ తేదీ తన మేనల్లుని వివాహము సందర్భంగా శుభ లేఖను చెన్నారెడ్డి దంపతులకు స్వయంగా అందచెయ్యడానికి ముఖ్య మంత్రి నేడి సమావేశంగా వెళ్ళారు.

విధానసభలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ నూకల రామచంద్రారెడ్డిని, తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని ముఖ్యమంత్రి అంతకు ముందు కలసుకొని, స్వయంగా ఆహ్వానాలు అందజేశారు

హిందీవల్ల దేశం చీలిపోయేప్రమాదం

రాజగోపాలాచారి హెచ్చరిక

మద్రాస్, జూన్ 15 (యు.ఎన్ ఐ)

ఇప్పుడు జరుగుతున్నట్టుగానే హిందీ జాతకాన్ని పెంచుతూ పోతే మనదేశం చివరకు రంధ్రంగా మిగిలిపోయే ప్రమాదం ఉన్నదని స్వతంత్రపార్టీ నాయకుడు రాజగోపాలాచారి ఆందోళన వ్యక్తపరచారు

పాక్ సరిహద్దులో మన సేనలను పెంచలేదని వివరణ

న్యూఢిల్లి, జూన్ 15 (పి.టి.ఐ.)

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో భారత సేనల సంఖ్యను మేము పెంచలేదని రక్షణ శాఖ వర్గాలవారు నేడు వివరించారు.

"కేంద్ర ఉద్యోగులకు ఇప్పుడే కరవు భత్యం హెచ్చించే ప్రసక్తిలేదు"

లోక్‌సభలో మంత్రి గణేశ్ స్పష్టీకరణ

న్యూఢిల్లి, జూన్ 15 (యు.ఎన్ ఐ)

జీవనవ్యయం నూటి 228 పాయింట్లకు చేరేవరకూ కేంద్ర ప్రభుత్వోద్యోగులకరవు భత్యాన్ని హెచ్చించే ప్రసక్తిలేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు

గత ఏప్రిల్ నెలాఖరున పూర్తిఅయిన కాలంలో జీవనవ్యయ సూచి 225.61 పాయింట్లు మాత్రమేనని శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ రడ్డీసేన్ ప్రశ్నలకు జవాబు పెట్టిన సందర్భాన్ని విశ్లేషణానికి సమాధానమిస్తూ అయన చెప్పారు

225 పాయింట్లకు చేరినప్పుడే కరవు భత్యం పెంచాలని శ్రీబెనర్జీ అనగా 228 పాయింట్లకు చేరినప్పుడే పెంచవలసి ఉంటుందని శ్రీ గణేశ్ చెప్పారు.

లోగడ తాత్కాలిక సహాయం మంజూరు చేసినప్పుడే జీవనవ్యయ సూచి 218 పాయింట్ల వరకు ఉన్నదనీ కాబట్టి అంత వరకూ లభింపచేయవలసిన మొత్తం ఆ సహాయంలోనే ఇమిడి ఉన్నదనీ శ్రీ గణేశ్ వాదించారు

పే కమిషన్ కూడా తన తాత్కాలిక నివేదికలో దానిని ప్రదర్శించినది. ఈ విషయంలో ప్రభుత్వమేమీ గౌరవ ప్రతిష్ఠలకు ప్రాకులాడడం లేదు. జీవన వ్యయ సూచి 228 పాయింట్లకు పెరిగినట్టు కరవు భత్యాన్ని సవరించడానికి కట్టుబడి ఉన్నదని అయన చెప్పారు

గజేంద్రగడ్కర్ కమిషన్ సూత్రం ప్రకారం 1968 సెప్టెంబరు జరుపవలసి తేదీ నుండి లోగడ చెందారు. ఆ సూత్రం ప్రకారం పన్నెండు నెలలనగాటు పాయింటు 225కు చేరినప్పుడు మళ్ళీ భత్యం పెంచవలసి ఉన్నది నిపార్సులను ఆమోదించిన రెండు సంవత్సరాల వరకూ లేదా ఆలోగా జీవనవ్యయ సూచి పాయింటు 245కు పెరిగితే అంతవరకూ ఆ సిఫార్సులు అమలులో ఉన్నట్టు పరిగణించాలని కమిషన్ సూచించినది. 1969 సెప్టెంబరులో ఆ వ్యవధి పూర్తి అయినదే అయితే అప్పటికి జీవన వ్యయ సూచి 225 పాయింట్ల కంటె తక్కువగా ఉన్నది గత సంవత్సరం మార్చిన పేకమిషన్‌ను నియమించినప్పుడు తాత్కాలిక సహాయం మంజూరుకు సిఫార్సులు చేయవలసినదిగా ప్రభుత్వం కోరినది. 218 పాయింటువరకూ జీవన వ్యయసూచి పాయింట్లు పెరిగిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొనే దానికికూడా వర్తించేట్టుతాత్కాలిక సహాయం మంజూరుకు సిఫార్సులు చేయవలసినదిగా ప్రభుత్వం కోరినది. 218 పాయింటువరకూ జీవన వ్యయసూచి పాయింట్లు పెరిగిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొనే దానికికూడా వర్తించేట్టుతాత్కాలిక సహాయం మంజూరుకు సిఫార్సులు చేయవలసినదిగా ప్రభుత్వం కోరినది.

(మిగతా 6వ పేజీలో)

పంచాంగం

బుధవారం జూన్ 16

శ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల అష్టమి రాత్రి గం 5-47 నిముల వరకు, తదుపరి నవమి పూర్వాహ్ణ ఉదయం 11-10 నిముల వరకు తర్వాత ఉత్తరాహ్ణ పర్యంతం రాత్రి గం. 8-11 నిముల నుండి గం. 9-41 నిముల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్కిల్లులేవన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ నవీకరణయందు మార్పులకూ, బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభముకాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్కిల్లులేవన్‌కూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపారరంగం:- వెండిబంగారములు, సాకులు, పేర్ల ధర తగ్గును నూనెలు, మూనెగింజలు, వత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 16 జూన్ 1971

విద్యాలయాలలో ముడుపుల పద్ధతి

ఆంధ్రప్రదేశ్‌తోసహా కొన్ని రాష్ట్రాలలో వైద్యకళాశాలలో ప్రవేశం పొందడానికి విద్యార్థులు ముడుపుచెల్లించుకునే పద్ధతి అమలులో ఉండటం పట్ల పార్లమెంటు సభ్యులు ఆందోళనను ప్రకటించారు అటువంటి కళాశాలలను ప్రభుత్వం స్వాధీన పరచుకుని నిర్వహణా బాధ్యతను చేపట్టాలని వారు కోరారు.

ఈ ముడుపులు వరకట్నాల మాదిరిగానే మార్కెట్‌లో డిమాండును బట్టి, చెల్లించగలవారి స్తోమతునుబట్టి పెరిగిపోతున్నాయి. కొన్ని సందర్భాలలో ముఖ్యంగా మైసూర్ రాష్ట్రంలో ఒక్కొక్క సీటానికి 25 వేల రూపాయల వరకు వసూలు అయినట్టు శ్రీ లక్కప్ప అనే మైసూర్ సభ్యుడు వెల్లడించి సభను ఆశ్చర్యపరచారు.

ఐదువేల నుండి పదివేల వరకు చెల్లించడం జరుగుతున్నట్టు తమకు తెలుసునని అయితే మరీ రేటు ఇంతగా పెరిగిపోయినట్టు తెలియదనీ, దర్యాప్తు జరుపుతామని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అన్నారు. అంతవరకు బాగానే ఉన్నది. కాని ఈ దురాచారాన్ని నిర్మూలించే విషయంలో మంత్రి వెలిబుచ్చిన అసహాయతే ఆశ్చర్యకరంగా ఉన్నది. సహాయమంత్రి శ్రీ ఛటోపాధ్యాయగారు ప్రభుత్వంది నిగురించి ఆలోచిస్తున్నదని చెప్పినప్పటికీ శ్రీ దీక్షిత్‌గారుమాత్రం కళాశాలలు విశ్వవిద్యాలయాల అధికార పరిధిలోనికి వస్తాయనీ, విశ్వవిద్యాలయాలు స్వతంత్రాధికార ప్రతిపత్తిగల సంస్థలనీ, అందుచేత ప్రభుత్వానికి ఇందులో అట్టే ప్రమేయం లేదని అన్నారు పైగా విరాళాలు సేకరించినా ఈ ప్రైవేట్ సంస్థలు ప్రయోజనకరమైన పని చేస్తున్నాయంకూడా అన్నారు. పైగా వాటిని మూసివేయడం భావ్యం కాదని అన్నారు.

ఇటువంటి దురాచారం అమలులో ఉన్న సంస్థల నిర్వహణా బాధ్యతను ప్రభుత్వం చేపట్టి ముడుపుల చెల్లింపు పద్ధతికి స్వస్తి చెప్పిందాలే తప్ప వాటిని మూసివేయడంలో అర్థంలేదు మూసివేయరాదు గనుక ఈ పద్ధతిని కొనసాగనివ్వడంలో అంతకంటే అర్థంలేదు.

ఉన్నత విద్యను బోధించే సంస్థలలో, ప్రత్యేకించి వైద్యకళాశాలలో ప్రవేశానికి విద్యార్థి ప్రతిభ ఒక్కటే అర్హతగా పరిగణింపబడాలి. వైద్య శాస్త్రంవంటి ఖరీదైన కోర్సు చదవడం సామాన్యుడికి ముందే కష్టసాధ్యం. అందులో ముందుగానే ముడుపు చెల్లించమంటే అది అసంభవమైపోతుంది. ఇతర అర్హతలు ఉన్నా లేకున్నా డబ్బు గుప్పించగల వారికి సీటు లభిస్తుంది. ఇదేళ్ళో, వదేళ్ళో వారు విద్యాభ్యాసం కొనసాగించి పటభద్రులై సమాజం మీద పడతారు. ఆనాటి పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందో ఊహించడం కష్టం కాదు.

వైద్యకళాశాలలో ప్రవేశమిచ్చేటప్పుడు ప్రతిభనేతప్ప వెనుకబడిన తనాన్ని కూడా పరిగణనలోకి తీసుకు రాగూడదని మన రాష్ట్ర హైకోర్టు రిజర్వేషన్ల పద్ధతిని కొట్టివేసినా తీర్పు చెప్పినది ఒక విద్యార్థి జన్మతః ఒక కులానికి చెందినవాడైనంత మాత్రాన ఎక్కువ ప్రతిభకల వాడైనప్పటికీ అతనికి సాధారణ కోటాలో పోటీ తీవ్రతవల్ల కళాశాలలో ప్రవేశం లభించదు. మరొక విద్యార్థి వెనుకబడిన కులాలలో ఒకదానికి చెందినంత మాత్రాన మొదటి విద్యార్థికంటె ఎంత తక్కువ ప్రతిభ కలవాడైనా ప్రవేశం పొందుతాడు. ఈ విద్యార్థులలో మొదటివ్యక్తి వేదవాడుకావచ్చు. రెండవ వ్యక్తి లక్షాధికారి కావచ్చు. ఐనా పరిస్థితిలో మార్పేమీ ఉండబోదు. ఇదేమి న్యాయం? అందుకే హైకోర్టు ఇదివరకు అమలులో ఉన్న రిజర్వేషన్ పద్ధతి చెల్లనేరదని తీర్పు చెప్పినది. బాగానే ఉన్నది. కాని ముడుపులు పుచ్చుకుని సీట్లు ఇచ్చే పద్ధతేమిటి? ఇది మరీ అన్యాయం. ఇదీ పరోక్షంగా రిజర్వేషన్ పద్ధతే. ఇదెలా చెల్లుబాటు కలుగుతుంది? ప్రతి చట్టవిరుద్ధమైన అంశాన్ని పౌరులెవరో కోర్టులో సవాలుచేసి తీర్పు పొందవలసిన అవసరంలేదు. మనది బాధ్యతాయుత ప్రభుత్వం కనుక ప్రభుత్వమే ఇటువంటి సాంఘిక దుర్న్యాయాలను క్రమంగా తొలగించడానికి పూనుకోవడం అవసరం ఇప్పటికే కాలతీతమైనది కేవలం నినాదాలు వల్లించడం ద్వారా జనాన్ని శాశ్వతంగా మభ్యపెట్టడం సాధ్యం కాదు.

జనాభావృద్ధి సమస్యలపై రాష్ట్రంలోని విద్యాలయాలలో బోధనకు యోచన

ప్రస్తుతం అలోచనలో ఉన్న ఒక ప్రతిపాదనను అమోదించడం జరిగితే, అంధ్రప్రదేశ్‌లో (విద్యార్థులకు పాఠశాలలు, కాలేజీలు కూడా) వైవాహిక జీవితంగురించి, జనాభావృద్ధి సమస్యల్ని గురించి త్వరలో బోధించడం జరుగుతుంది.

ఈ ప్రతిపాదనకు ముఖ్యకారకురాలు ప్రఖ్యాత సంఘసేవకురాలు శ్రీమతి ప్రేమలతాగుప్త ఆమె కుటుంబనియంత్రణ గురించి ప్రచారం చేస్తూంటుంది శ్రీమతి గుప్త ఇటీవలనే అమెరికాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం ఎలాగ అమలు జరుగుతున్నదో చూచివచ్చింది.

ఈమధ్య హైదరాబాదులో ఒక ఇంటర్వ్యూలో శ్రీమతి గుప్త "అమెరికాలో అందరూ కుటుంబనియంత్రణ గురించి శ్రద్ధాసక్తులు చూపుతూండడానికి కారణం జనాభా సమస్యలు, వైవాహిక జీవితం గురించి విద్యాలయాలలో బోధించడమని నా నమ్మకం" అని అన్నది

తన నూతన ప్రతిపాదన గురించి ఆమె ప్రచారంచేసిన ఒక ఇటీవలి గోష్ఠి గురించి ఆమె ప్రస్తావించి, ఇలా అన్నది. "మన పిల్లలకు ఈ విషయాలు తలియచెప్పాలి, అందువల్ల, వారు వివాహితులు కాకపూర్వమే, కుటుంబాన్ని పెంచుకోకూడదని ప్లానులు వేసుకుంటారు." పాఠ్యపుస్తకాలలో జీవశాస్త్రం, భూగోళం, చరిత్ర, ఆర్థిక విషయాదులు చేర్చడం మూలంగా ఈ ప్రచారానికి నాందీ ప్రస్తావన జరుగుతుందని చెప్పిందామె.

గత ఇరవై సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబనియంత్రణ ప్రచారం చేస్తున్న శ్రీమతి గుప్త, ఇండియా పామిలీ ప్లానింగ్ అసోసియేషన్ తాలూకు ఆంధ్ర బ్రాంచికి అధ్యక్షురాలు.

లండన్‌లో ఉన్న అంతర్జాతీయ కుటుంబనియంత్రణ సమితివారు మూడు వారాల కార్యక్రమాన్నొకదానిని ఏర్పాటు చేసి, దానికి హాజరు కావలసిందని ఇండియా నుంచి ఆహ్వానించిన అరుగురిలో ఆమె ఒకరు. అక్కడినుంచి శ్రీమతి గుప్త అమెరికాకువెళ్ళి ఏడువారాలు జరిగిన కుటుంబనియంత్రణ అరగతికి హాజరయ్యారు. ఇది వాషింగ్టన్ నగరంలో జరిగింది. అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థవారు ఆమెను ఆహ్వానించారు.

వాషింగ్టన్‌లో మూడు వారాలు ఉపన్యాసాలను వినడం, చర్చలలో పాల్గొనడం జరిగిన తరువాత, మిగతా మూడువారాలను ఒహాయో, ఇలినాయ్, పశ్చిమ వర్జీనియా, న్యూయార్కు రాష్ట్రాలలో అమలు జరుగుతున్న కుటుంబనియంత్రణ కార్యాక్రమాల"ను పరిశీలిస్తూ గడిపిందామె.

అమెరికాలో కుటుంబనియంత్రణను పాటించడం సర్వసామాన్యమైన విషయమనీ, కుటుంబనియంత్రణ కేంద్రాలుచేసే సహాయానికి ప్రజలు సంతోషంగా డబ్బు యిస్తారనీ, శ్రీమతి గుప్త చెప్పింది

"కుటుంబం చిన్నదిగావుంటూ తల్లిదండ్రులు పిల్లలను చక్కగా పోషించుకొంటూ, వారి బాగోగుల విషయంలో శ్రద్ధతీసుకొంటూ, అదే సమయంలో తమ వనులకు 'బోలెడు వ్యవధి చేసుకోవచ్చునని అమెరికనులు భావిస్తున్నారు."

అమెరికాలో కుటుంబనియంత్రణ కార్యక్రమం గత కొందరసంవత్సరాలలో బహుళ ప్రచారంలోకి వచ్చిందనీ అమెరికా జనాభా ఏటా నూటికి ఒక వంతున మాత్రమే పెరుగుతున్నప్పటికీ (ప్రపంచంలో ఏటా నూటికి రెండు వంతుల చొప్పున పెరుగుతున్నది).

ఆ రేటు కూడా చాలా ఎక్కువేనని అమెరికా శాస్త్రవేత్తలు, అధికారులు భావిస్తున్నారనీ శ్రీమతి గుప్త వివరించింది. అందుచేత, కుటుంబనియంత్రణ ఏర్పాటు చేసుకొనడం చాలా ఖర్చులోకూడిన విషయం అనుకొనేవారికి అమెరికా ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్నది.

ఈ రంగంలో అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా కృషి చేస్తున్నాయి. వాటన్నింటిలోకి పురాతనమైన, పెద్దదైన సంస్థ పేరు "ఫ్రాన్డ్ పేరెంట్‌హుడ్". అమెరికా అంతటా దానికి 169 బ్రాంచీలున్నాయి ఈ సంస్థ క్లినిక్‌లను నిర్మించి, వైద్యులు మొదలైనవారికి శిక్షణ యిచ్చి, అవసరమైన స్త్రీలకు గర్భనిరోధక సాధనాలిస్తుంది.

కుటుంబనియంత్రణ ప్రచారం చేయడానికి కొత్తగా ఏర్పడిన ఒక స్వచ్ఛంద సేవాసంస్థ పేరు టీలో పాపులేషన్ గ్రోత్ (జి.పి.టి.) ప్రతి కుటుంబంలో ఇద్దరు పిలలకుమించి జన్మించరుండా ఉంటే ప్రపంచ జనాభా ఇప్పటికంటె పెరగదని ప్రజలకు నచ్చచెప్పడానికి ఈ సంస్థ ప్రయత్నిస్తున్నది. దాని ఫలితంగా జనాభా పెరుగుదల పూజ్యమవుతుందన్నమాట.

ఈ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పాల్ ఆర్. ఎర్లిక్. అమెరికా జనాభా 20 కోట్ల 50 లక్షలు కనుక, పది పదిహేను సంవత్సరాలలో దాని జనాభా పెరగకుండా అరికట్టవచ్చునని ఆయన అభిప్రాయం. మామూలుగా అయితే పదిపదిహేను సంవత్సరాలలో అమెరికా జనాభా ఇంకా రెండు కోట్ల నుంచి మూడు కోట్ల వరకు పెరుగుతుంది స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో జీవశాస్త్రం బోధిస్తున్న డాక్టర్ ఎర్లిక్ ఎక్కువగా యూనివర్సిటీలో ఈ ప్రచారం చేస్తున్నాడు

ఒక ముఖ్య విషయంలో అమెరికా కార్యక్రమానికి ఇండియా కార్యక్రమానికి తేడా ఉన్నదని శ్రీమతి గుప్త అన్నది. "వారి కార్యక్రమం కుటుంబనియంత్రణ కేంద్రాల్ని నిర్వహించడానికి సంబంధించింది. ప్రజలు ఈ కేంద్రాలలో సలహాలు పొంది, తమ సొంత ఏర్పాట్లు చేసుకుంటారు ప్రజలు వాటన్నింటికి డబ్బు ఖర్చుపెట్టుకుంటారు ఇండియాలో అవన్నీ ఉచితం ఇక్కడ మనం అవివాహితులకు సలహా లివ్వడం లేదు అమెరికాలో యాదన్నందికీ ఈ విషయాలు చెబుతారు."

"ఇండియాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందదానికి ప్రభుత్వ శ్రద్ధాసక్తులు కారణము నగరాలలో జనులు ఈవిషయాలు గ్రహించుకొని శ్రద్ధ చూపుతున్నారు." అన్నది శ్రీమతి గుప్త.

తన అమెరికా అనుభవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కృషితో సహకరిస్తానని చెప్పిందామె

సమాజ ప్రయోజనానికేమి, దేశక్షేమానికేమి ప్రతివారూ కుటుంబాన్ని పరిమితపరచుకొనడం విధివిధాయకమని శ్రీమతి గుప్త నొక్కి వక్కాణించారు "పెద్దకుటుంబం ఉంటే ఎన్నిబాధలున్నాయో నా మట్టుకు నాకు తెలుసు నాకు కుమారులు, కుమార్తలుకలిగి అయిదుగురున్నారు. ఆరుగురు మనుమలున్నారు"

ఇండియా కుటుంబనియంత్రణ సంస్థ 1949లో నెలకొల్పబడింది ఇప్పుడు దేశమంతటా దానికి 60 శాఖలు ఉన్నాయి వాటికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ధననహాయం చేస్తున్నాయి హైదరాబాదు, రాజమండ్రి. కమ్మం విశాఖపట్టణాలలో ఉన్న బ్రాంచీలలో సలహాలిచ్చి నడుపుతూలుచేసి. వివాహాల విషయంలో సలహాలిచ్చి ఆస్ట్రేలియరి మంత్రసానులకు శిక్షణ యిస్తారు.

జాబితా వ్యవహారాన్ని పస్కరించి సమైక్య కృషి

అధికార కాంగ్రెసు ఎం.పి.లకు ప్రధాని ఇందిరాగాంధీ ఉద్బోధ

న్యూఢిల్లీ జూన్ 15 (యు ఎన్ ఐ)

ఇటీవల పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల సందర్భంగా ముందుగా పంచిన 'అధికార జాబితా' వ్యవహారాన్ని ఇంతటితో విస్మరించి సమైక్యంగా కృషి చెయ్యాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ పార్టీ పార్లమెంటు సభ్యులకు ఉద్బోధించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ తనపేరు మీద పంచిన ఈ జాబితా గురించి తనకేమీ తతమూ తెలియదని పునరుద్ఘాటించారు.

అంతకు ముందు పంజాబ్‌కు చెందిన సీనియరు సభ్యుడు శ్రీ ప్రబోధ చంద్ర ప్రసంగిస్తూ జాబితావల్ల ఎన్నికల సక్రమ నిర్వహణకుటీ వఅహతం కలిగిందన్నారు ప్రధాన మంత్రికి సన్నిహితంగా ఉండేవారు కొందరు తమ సాన్నిహిత్యాన్ని కోల్పోయారని ఈ జాబితా ఎలా రూపొందిందో, ఎలా పంపిణీ అయినదో దర్యాప్తు జరిపించాలని ఆయన శ్రీమతి గాంధీని ప్రార్థించారు

జాబితా రాకపోతే ఈనాడిన్నికైన అనేక మంది కార్యవర్గానికి ఎన్నికైఉండేవారు కారని ఇప్పుడు కాంగ్రెసు పార్టీ ఏకైక నాయకత్వం క్రింద సమైక్యంగా ఉన్నందున ఎడమ, కుడి, మధ్యస్థం అనే మాటలకు తావు లేదని ఆయన అన్నారు.

జాబితా అవాంఛనీయత విషయంలో శ్రీ ప్రబోధచంద్ర అభిప్రాయంతో ఏకీభవిస్తూ శ్రీమతి గాంధీ, ఇదివరకు కూడా ఇలాంటివి జరిగాయని, ఒకసారి తన ప్రత్యర్థులందరిపేర్లతో ఒక జాబితా జారీ అయినదని తెలిపారు. జాబితా రాకపోతే కొందరు ఎన్నికయ్యేవారు కాదన్న శ్రీ చంద్రబాదరంతో మాత్రం ఆమె ఏకీభవించలేదు. సభ్యులు తమ స్వంత వివేచనను స్వేచ్ఛగావినియోగించుకున్నారని ఇలాంటి జాబితాలవల్ల దారితప్పిపోయే స్వభావం వారికి లేదని ఆమె అన్నారు.

ఈ వ్యవహారంలోనికి తన పేరును అనవసరంగా లాగారని అందుకుముందు సమాచారశాఖామంత్రి శ్రీ మతి నందినీ సతపథి అన్నారు ప్రతికా వారలన్నీ నిరాధారమైనవని ఆమె అన్నారు

సభ్యుల గత చరిత్రను పరిశీలించిన మీదట సభ్యత్వం ఇవ్వాలని, క్రిందటిదాకా వరకు పార్టీ నాయకత్వాన్ని గట్టిగా విమర్శించి రాత్రికిరాత్రి రంగుమార్చినవారు పార్టీకి విశ్వసనీయులు కాగంటా అన్న సందేహాన్ని చర్చ ప్రారంభించిన శ్రీ డి. ఎన్. తివారీ వెలిబుచ్చారు.

ఇటీవలి వరకు కమలాపతి త్రిపాఠీగారు పి.సి.సి.కి అధ్యక్షులుగా ఉండిన శ్రీ ఆర్.వి. స్వామినాథన్, తీహార్‌కు చెందిన శ్రీతులా మోహన్‌రామ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ ఎన్.ఎన్. మిశ్రాలు కూడా తమ అభిప్రాయంతో ఏకీభవించారు.

ప్రొసిడరును అనుసరించలేదన్న ఆరోపణను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి.సిన్హా ఖండించారు. యథావిధిగా ఎ.ఐ.సి.సి.సి, కాంగ్రెసు అధ్యక్షునీ సంప్రదిస్తూనే ఉన్నామని ఆయన తెల్పారు.

సభ్యత్వంకోసం వచ్చిన దరఖాస్తును పి.సి.సి.లకు పంపి, ఆమోదంపొందేవరకూ వారిని అసోసియేటు సభ్యులుగానే భావించాలని శ్రీ లక్కప్ప అన్నారు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య, ఇటీవల, సంస్థలోని 40 శాతం మందికి సంస్థ సిద్ధాంతాలలో నమ్మకం లేదని చెప్పారని, అలాంటప్పుడు మరికొంతమంది అలాంటి వారిని జేరకుండా చూచి చెప్పవలసిన శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వమఅధ్యారంగా ప్రశ్నించారు.

నివేదిక

ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో లభించిన శక్తిని అదేపెట్టుకోవాలంటే అధికార కాంగ్రెసు ప్రజలకు దూరం కారాదనీ, ఏకాధిపత్యాన్ని ప్రోత్సహించరాదనీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ పదవులనుండి విరమిస్తున్న కార్యవర్గం సమర్పించిన నివేదికలో హెచ్చరించారు

ఇటీవలి ఎన్నికల్లో దేశ ప్రజానీకం అంచాల రాజకీయ విధానాన్ని స్వప్రయోజనాపర కూటములనూ నిరసించినదని, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు శ్రీ అర్. కె సిన్హా, శ్రీ బి. శంకరానంద్, కోశాధికారి శ్రీ ఎస్. ఆర్. దమని సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

పార్టీ ఫిరాయింపుల నిరోధంపై పరిశీలన

శాసనం చేయడ లోపాన్యం ఉందదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 15 (పి.టి.ఐ)

పార్టీ ఫిరాయింపుల నిరోధానికి శాసనం చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలోఉన్నదనీ, ఆ శాసనం తీసుకు రావడంలో జాప్యం చేసే ఉద్దేశ్యం కూడా ప్రభుత్వానికి లేదనీ హోంవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుత శాసన సభ అధికారాలను రాష్ట్రపతికి లభింప జేసే బిల్లుపై గంట సేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ అయన పైవిధంగా చెప్పారు

ప్రభుత్వాలను మార్చివేసే కార్యక్రమం పూర్తి అయే వరకూ ప్రభుత్వం ఆ శాసనం చేయదని అంతకుముందు చర్చ సందర్భంలో జనసంఘ్ సభ్యుడు శ్రీ జె సి మాదుర్ ఆరోపణ చేసారు.

ప్రభుత్వం ఈవిషయంలో జాప్యంచేస్తున్నదని భావించడం అనుచితమని శ్రీ పంత్ అన్నారు.

శ్రీ పంత్ సమాధానం ఇచ్చిన అనంతరం అ బిల్లును రాజ్యసభ ఆమోదించినది.

వీలైనంత త్వరలో నిష్పాక్షికంగా మునూరు విధానసభకు ఎన్నికలు జరపించగలమనీ, పోటరజాబితాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టడానికి ఎన్నికల ప్రధానాధికారి చర్యలు గైకొన్నారనీ శ్రీ పంత్ చెప్పారు

మాస్కో పౌరులకు మరింత మంచి నీరు

మాస్కో, జూన్ 15

మాస్కో నగరాన్ని ఓకా నదితో కలిపే నూరు కిలో మీటర్ పొడవుగల కాలువ నిర్మాణానికి మాస్కో ఇంజనీర్లు రూపకల్పన చేయడం ఆరంభించారు. ఈ కాలువ మాస్కో నుంచి నెర్వుల్‌లో నగరానికి లవ్వబడుతుంది ఈ కాలువ మాస్కో నగర వాసులకు వచ్చే శతాబ్దం మధ్యకాలం వరకు కావలసినంత మంచి నీటినిసరఫరా చేస్తుందని విశ్వసిస్తున్నారు.

అదే సమయంలో మాస్కోకు పశ్చిమాన ఒక హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల 1980 నాటికి, మాస్కో పౌరులకు రోజుకు నగరాన తలా ఒక్కంటికి 600-1000 లీటర్ల నీరు సరఫరా అవుతుంది

ప్రభుత్వ లెక్కల ప్రకారం మాస్కో నగరానికి సరఫరా అయేటంత మంచినీరు ప్రపంచంలో మరే యితర నగరానికి సరఫరా కావడం లేదు ఈ నగరానికి రోజుకి 6.6 మిలియన్ ఘనపు మీటర్లవైగా నీరు సరఫరా అవుతోంది బోలానదీ జలాలను మాస్కోకు మళ్ళించే ప్రణాళిక ప్రకారం కూడా నిర్మించబడుతుంది.

బరువు ఎత్తడంలో ప్రపంచ రికార్డు

అల్మాఆటా, జూన్ 15

24 ఏళ్ళ వయస్సుగల సోవియట్ మిడిల్ వెయిట్‌లిఫర్ అలగ్జాండర్ కాలోత్నోవ్ కజకస్తాన్ వెయిట్ లిఫ్టింగ్‌పోటీలో ప్రెస్సింగ్ పద్ధతిలో 181 కిలోల బరువును ఎత్తి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు.

'సోవియట్ భూమి' నెహ్రూ బహుమానాలు

న్యూఢిల్లీ జూన్ 15

శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం పదునెనిమిదేండ్ల క్రితమే 1964లో స్థాపించబడిన, సుదృఢ సోవియట్-భారత స్నేహానికి నిదర్శనంగా సోవియట్ భూమి నెహ్రూ బహుమాన సంఘం యీ ఏడాది (1971) యీ దిగువను వివరించినట్లుగా, భారత-సోవియట్ మైత్రి, అంతర్జాతీయ శాంతికి సంబంధించి వివిధ రంగాలలో ప్రముఖ రచనలను చేసిన వారికి విశిష్ట బహుమానాలను యివ్వడానికి, బాలల చిత్రరచన పోటీని జరిపి వచ్చినవాటిలో బహుత్తమమైన వాటికి బహుమానాలను యివ్వడానికి కూడా నిర్ణయించింది బహుమానాలను పొందినవారి పేరు, శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం నాడు-1971 నవంబరు 14న ప్రకటింపబడుతాయి.

రచయితలు, నవలాకారులు, కవులు సారస్వత రచనలకు, పత్రికా రచనకు సంబంధమైన కృషులకు (వుస్తకాలు వ్యాసాలు సంపుటాలు, రాయా చిత్రావళి). భారతీయ భాషలలో రచనలు, సోవియట్ రచనల అనువాదాలకు, సృజనాత్మక సాంస్కృతిక రంగాలలో (కళ, శిల్పం, వాస్తు శిల్పం, సినీమా, నాటకము మొదలైనవి చేసిన ఉత్తమకృషికి:

(అ) ఒక్కొక్కదానికి రూ. 8,000 (ఎనిమిదివేలు) చొప్పున నాలుగు బహుమానాలు, ఒక్కొక్కదానికి సోవియట్ దేశములో రెండువారాల ఉచిత యాత్ర

(ఆ) ఒక్కొక్క దానికి రూ. 8,000 (మూడువేలు) చొప్పున నాలుగు బహుమానాలు, ఒక్కొక్కదానికి సోవియట్ దేశములో రెండువారాల ఉచిత యాత్ర

(ఇ) ఒక్కొక్కదానికి రూ. 1,500 (ఒకవెయ్యి ఐదు వందలు) చొప్పున పది అదనపు బహుమానాలు.

పది-పదమూడేళ్ళ వయస్సు మధ్యగల పిల్లలకు చిత్ర రచన పోటీలో ఉత్తమమైన వాటిని పంపిన వారికి:

(ఈ) పిల్లలకు ఐదు బహుమతులు-సర్ల నమ్రదుప ప్రతియా తీరంపైనిగల 'ఆ రైక్' బాల సంఘ శిబిరంలో ఒక నెల నివాసం, ప్రయాణపు ఖర్చులు, యితర ఖర్చులు చెల్లింపబడతాయి.

రచనలు. ప్రతిపాదనలు

సారస్వత రచనలు, పత్రికా రచనకు సంబంధించిన రచనలు, అనువాదాలు, నృజనాత్మక సాంస్కృతి రంగాలలో చేసిన ఉత్తమ కృషికి బహుమాన ప్రదాన ప్రతిపాదనలు వ్యక్తులుగాని, సంఘాలుగాని 'సోవియట్ భూమి' నెహ్రూ బహుమాన సంఘానికి లేదా ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలోని ప్రాంతీయ సలహా సంఘాలకు పంపవచ్చును.

సారస్వత రచనలు పత్రికా రచనకు సంబంధించిన రచనలు (ఉత్కృష్టానికి నాలుగు వత్తులు) 1971 ఆగస్టు 15 లోపలికి ప్రాంతీయ సలహా సంఘానికిచేరాలి

సాహిత్య అకాడమీ గురించిన భారతీయ భాషలు వేటిలోగాని, లేదా ఇంగ్లీషులోగాని ప్రాంతీయ సలహా సంఘానికి పంపవచ్చును హిందీ, ఉర్దూ, సంస్కృతం, పంజాబీ, కాశ్మీరీ, ఇంగ్లీషు భాషలకు ఢిల్లీకి పంపాలి మరాఠీ సింధీ గుజరాతీ భాషలకు బొంబాయికి పంపాలి. తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం భాషలకు మద్రాసుకు పంపాలి బెంగాలి, అస్సామీ, ఒరియా భాషలకు కలకత్తాకు పంపాలి.

వ్రాతప్రతులుస్వీకరింపబడవు. పత్రికా రచనల విషయంలో ప్రచురింపబడిన వ్యాసాలు, నివేదికలు, రచనల స్వీకరింపబడతాయి. పుస్తకరూపంలో ప్రచురించడానికి అది ఒకదానిలో ఒకటి సంబంధం గలవైనందే మంచిది ఉచితమైన రాయా చిత్రాలకుకూడా యిదే వర్తిస్తుంది.

అనువాదాల విషయంలో అనువాదం దేనినుండయితే చేయబడిందో దాని మూలాన్ని, భావనూ పేర్కొనాలి.

ప్రాంతీయ సలహా సంఘాలు, బహుమతుల సంఘం, పంపిన వాటిని తిరిగి పంపే బాధ్యతను స్వీకరించవు.

సృజనాత్మక, సంస్కృతి రంగాలలో ఉత్తమ కృషి విషయంలో సంబంధిత ప్రాంతీయ సలహా సంఘాలకు పంపే ప్రతిపాదనలలో (రండు ప్రతులు) నవీన రచన వర్ణన, రాయా చిత్రాలు, పత్రికా వ్యాసాలు, విమర్శకుల ప్రశంస, తదితర సంబంధిత వివరాలు వుండాలి.

పిల్లలకు చిత్ర రచన పోటీ

చిత్ర రచన పోటీలో గెలిచిన వారికి, సర్ల నమ్రదుప ప్రతియా తీరంలో వున్న "ఆరైక్" బాల సంఘం శిబిరంలో ఒక మాసం నివాసానికి బదులు ఉచిత పత్రాలు లభిస్తాయి వచ్చి-పదమూడేళ్ళ వయస్సులో వున్న పిల్లల కోసం యిది యీ ఏడు (1971 లో) ఏర్పాటుపుతుంది. ఈ చిత్ర రచన పోటీలో పాల్గొన పిల్లలు "సోవియట్ ల్యాండ్" పత్రికలోనూ, దాని భారతీయ భాషల సంచికలలోనూ ప్రచురింపబడే కథకు చిత్రాలను వేయవలసి వుంటుంది. కథాక్షేత్రిక అది ప్రచురింపబడిన పత్రిక సంచిక పేరు, తేదీ బాల పోటీదారుల సమాచారం కోసం ప్రచురింపబడేపోర్టర్‌లో యివ్వబడుతుంది పోటీలో పాల్గొనేవారు 1971 సెప్టెంబరు 15 నరిక "సోవియట్ భూమి" నెహ్రూ బహుమాన సంఘం 24 బి బారాఖంబా రోడ్ న్యూఢిల్లీ-1కి తమ చిత్రాలను పంపవచ్చును.



యాదగిరిపల్లిలో గ్రంథాలయానికై విజ్ఞప్తి

అర్యా,

భువనగిరి తాలుకాలోని యాదగిరిపల్లి గ్రామంలో ఎంతోమంది చదువుకున్న వారు ఉన్నారు ఇక్కడి ఒక గ్రంథాలయమును ఏర్పాటు చేయదలచి, గ్రామ ప్రజల సహకారంతో చందాను సేకరించి దానితో గ్రంథాలయం నిమిత్తమై సూతన భవన నిర్మాణము చేస్తున్నారు ఆ భవన నిర్మాణం మొదలు పెట్ట కనీసం ఒకసంవత్సరముకంటె ఎక్కువకాలం అయినా ఇంతవరకు అది పూర్తికాలేదు ఈనిర్మాణం ఆపుచేసికూడా కొన్ని నెలలు కావస్తున్నది

త్వరలో ఈభవన నిర్మాణమునుపూర్తి చేసి అందులో గ్రంథాలయమును నెలకొల్పాలని యాదగిరిపల్లి గ్రామ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము

యాలాల కాశీనాథ్

వై. సుజాత

యాదగిరిగుట్ట

* * *

కుష్ఠురోగుల సంఖ్య అరికట్టడానికై విజ్ఞప్తి

అర్యా,

పట్టణనగరాలలో అచ్చట చ్చట బిచ్చమెత్తుకునే కుష్ఠురోగుల సంఖ్య దిన దినానికి పెరిగిపోతున్నది. కొన్ని ప్రాంతాలలో ఈ వ్యాధివల్ల తెగిపోయిన వ్రేళ్ళను చూపుతూ దర్శనమిడిగే బిచ్చగాళ్ళనుచూస్తే హృదయం ద్రవించుకపోతుంది అయినా ఆ మహాత్మ్యాన్ని గుర్తుకు తెచ్చుకుని దూరంగా తొలగిపోవలసి వస్తున్నది లక్షల వ్యయంతో వని చేస్తున్న కుష్ఠరోగ ఆశ్రయాలు వీరికి ఆశ్రయమివ్వలేక పోతున్నాయి జననమర్థమగుల నగర ప్రాంతాలలో వీరి విహారం వల్ల హేయమైన ఈ అంటువ్యాధి ప్రజలల

బంగ్లాదేశ్ సహాయక నిధికి కోటిరూపాయల సేకరణకు యత్నాలు

అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 15

బంగ్లాదేశ్ సహాయక నిధికి దేశ వ్యాప్తంగా కోటిరూపాయలు సేకరించడానికై ప్రాథమిక ఉపాధ్యాయులు నిర్ణయించారు.

దేశంలోని ప్రాథమిక ఉపాధ్యాయులు తమ ఒక్కరోజు జీతాన్ని ఈనిధికి పరాయంగా ఇస్తారని, తద్వారా కోటిరూపాయల మేరకు విరాళాలు సేకరించడానికి వీలుకల్గుతుందని అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య ఏదాన కార్యదర్శి శ్రీ కె. జనార్దనరావు నేడిక్కడ ప్రకటించారు.

ఇటీవల లక్నోలో జరిగిన సమాఖ్య కార్యవర్గం, రాష్ట్రాల ప్రాథమికోపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఎస్.జి.టి.లోంతోసహా ఉపాధ్యాయులు చేసిన సమ్మెగురించి సమావేశంలో చర్చించారని, ఉద్యోగులసమస్యల పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి సామరస్య పూర్వకమైన చర్యలు గైకొంటారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారని ఆయన వివరించారు.

8 సూత్రాలతోకూడిన కోర్కెల పత్రం ప్రాతిపదికగా వచ్చేనెల 31 న కోర్కెల దినంగా జరపాలని సమావేశంలో నిర్ణయించినట్లు శ్రీ జనార్దనరావు తెలిపారు.

కనీసవేతనం 150-200 రూపాయలు ఉండాలని, విద్యాపరిషత్తు ఎన్నికలలో ప్రాథమికోపాధ్యాయులకుపోటీగుహక్కు కల్పించాలని జాతీయ రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయులసంయుక్త మండలులను ఏర్పాటుచేయడం తదితర అంశాలని 8 సూత్రాల కోర్కెలపత్రంలో పొందుపరచారు.

సహాయకార్యక్రమాలకు విరివిగా విరాళాలు

లండన్, జూన్ 15

సహాయకార్యక్రమాలకు విరివిగా విరాళాలివ్వవలసిందిగా టెలివిజన్‌ద్వారా దేశ మంతటికి గత మంగళవారంరాత్రి ప్రచేసిన పిలుపుగా పౌ 40,000 ల విరాళంచేకూరే సుమారు ఇరవై వేల టాబులు లండన్‌లోని ఇండియా పాకిస్తాన్ సహాయనిధి కార్యాలయాలకు వచ్చినవని ప్రెస్ అసోసియేషన్ ప్రకటించింది.

అంతేకాక 60 చెస్టీలనుండి పౌ 100ల వరకూ పెక్కు విరాళాలను యీ నిధి కాలుకు జాతీయ గిరోఖాతాలో చెల్లించబడినవి.

తూర్పుపాకిస్తాన్ తుపాన్ బాధితుల సహాయనిధికి సంతరించిన 15,00,000 పౌండ్లకంటే ఎక్కువవిరాళం ఈసహాయ నిధికి సంతరించగలమనుకుంటున్నామని నిధి కాలుకు ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇతర సరంజామాతోపాటు, మందులను పంపిణీచేసే కార్యక్రమంలో సహాయపడే నిమిత్తం ప్రత్యేకలున్న లాండ్‌రోవర్లు రెండింటిని కలకత్తాకు విమానంలో పంపిస్తున్నామని 'ఆక్స్‌ఫామ్' ప్రతినిధిఒకరు చెప్పారు మొత్తం 87 టన్నుల బరువు గల సరంజామాను ఈ సంస్థ కలకత్తాకు పంపించుచున్నది. 250 టన్నులపాలపొడి, రెండు టన్నుల సూచిపొడి, 20,000 నల్లఫర్ మాత్రలు, 40,000 వ్యాధిని నిరోధించే మాత్రలు నీళ్లను శుభ్రంచేసే ఇరవైవేల మాత్రలు వాటిలో ఉన్నవి

ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో ఉన్న "ఆక్స్‌ఫామ్" ప్రతినిధి మైకేల్ బాక్‌మన్ విజ్ఞప్తి, ననుసరించి యీరకంసహాయాన్ని "ఆక్స్‌ఫామ్" పంపిస్తున్నది.

బంగ్లా కాందిశీకుల సహాయార్థం హాలెండ్ ప్రజల విరాళాలు

ఆమ్‌స్టర్‌డామ్, జూన్ 15 (ఎ.పి.)

భారతదేశానికి తరలివచ్చిన తూర్పు బెంగాల్ కాందిశీకుల దురవస్థలను నిన్న హాలెండ్ ప్రజలు టెలివిజన్‌లో తిలకించారు. టెలివిజన్ ప్రదర్శనఅనంతరం దేశంలో గంటలకొద్దీ మోగాయి. ప్రజలు వెనువెంటనే తరలివచ్చి కాందిశీకుల సహాయార్థం విరాళాలు సమర్పించారు.

బంగ్లాదేశ్ నుండి వచ్చే కాందిశీకుల సహాయార్థం కర్రీ సంస్థలు విరాళాలు సేకరిస్తున్నాయి. ఇలా సేకరించిన విరాళాలు మొత్తం కోటి యాభైవేల గిల్డర్ (15 లక్షల డాలర్లు) వరకు ఉండవచ్చు

ఈ మొత్తాన్ని బంగ్లాజ్యాతనిమిత్తం నియమించిన కాందిశీకుల వ్యవహారాల ప్రత్యేకాధికారికి పంపిస్తారు.

కామారెడ్డిలో సాయం కళాశాల స్థాపనకై ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, జూన్ 15

కామారెడ్డి తాలూకా కేంద్రంలో సాయం కళాశాల ఏర్పాటు చేయడానికై అధికార, అనధికారులతోకూడిన ఒక కమిటీని కామారెడ్డిలో ఇటీవల నియమించారు

ఈ కమిటీద్వారా కొద్ది కాలంలోనే 10 వేల రూపాయల మొత్తాన్ని సేకరించారు. త్వరలోనే మరో 20 వేల రూపాయల మొత్తాన్ని సేకరించడానికై ఏర్పాట్లు చేసారు.

టికెట్ లేకుండా ప్రయాణం చేసిన వధూవరులకు జైలు

న్యూఢిల్లీ జూన్ 15 (పి.టి.ఐ)

కొత్తగా పెళ్ళయిన వధూవరులతో సహా 75 మందిని టికెట్లు లేకుండా ప్రయాణం చేసినందుకుగాను పోలీసు లాకప్‌కు పంపినట్లు రైల్వేలమంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడు లోక్‌సభలో చెప్పారు

గయవెళ్లే ట్రెయిన్‌లో ప్రయాణం చేస్తున్న పెళ్ళి పార్టీని, పోలీస్రోటు ఆకస్మికంగా ఆపివేసి దాడిలో పట్టుకున్నారని వారిని అక్కడికక్కడ విచారణ చేసి 2వేల రూపాయలు జరిమానా విధించారని మంత్రి చెప్పారు జరిమానా చెల్లించలేకపోయినందువల్లవారినిజైలుకుపంపించారు.

టికెట్లు లేకుండా ప్రయాణంచేసే వారిని అరికట్టడానికి రైల్వే మంత్రిశాఖ గట్టి చర్యలు గైకొంటున్నదనడానికి నిదర్శనంగా రైల్వేల మంత్రి శ్రీ హనుమంతయ్య లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో యీ సంఘటనను ఉదహరించారు

వధూవరుల నిద్దరినీ జైళ్లలో ఒకే గదిలో ఉంచారా? వారికేమైన సౌకర్యాలు కల్పించారా? అని స్పీకర్ ధిల్లాన్ జాలిగా ప్రశ్నించారు

టికెట్లు లేకుండా ప్రయాణం చేసే వారిని పోత్సహించే ముఠాలు ఉన్నాయని, రైల్వే అధికారులు కొందరికి, ట్రావెల్ ఏజెంటు కొందరికీ యీ ముఠాలతో సంబంధం ఉన్నదని శ్రీ హనుమంతయ్య అంగీకరించారు అయితే యీ ముఠాలను పట్టుకోవడం కష్టమని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో స్థానికులకు అవకాశాలు ఇవ్వకపోతే చర్యలు

యజమానులకు కార్మికమంత్రి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 15

రాష్ట్రంలో వెలకొల్పిన ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమలలోని ఉద్యోగాలలో స్థానికులకే ప్రాముఖ్యత ఇవ్వాలని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. సంజీవరెడ్డి పునరుద్ఘాటించారు

నగరంలోని బాలా అజంత్ శక్తి పరిశోధన కేంద్రం సిబ్బంది సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ, కొన్ని ఫ్యాక్టరీలు సమర్థులైన స్థానికప్రజలకు అవకాశాలివ్వకుండా బయటివారిని ఉద్యోగాలలో నియమించినట్లు ప్రభుత్వానికి అనేకపిర్యాదులు అందాయని ఆయన అన్నారు

ఉద్యోగాల విషయంలో స్థానికులను నిర్లక్ష్యంచేసిన ఫ్యాక్టరీల యజమానులపై ప్రభుత్వం తగు చర్యలు గైకొంటుందని, ఈవిషయంలో కార్మికశాఖ జోక్యంకలిగించుకుంటున్నదని శ్రీసంజీవరెడ్డిఅన్నారు.

రాష్ట్రంలో ఎందరోమంది సాంకేతిక రంగంలో డిప్లొమాలుపొందినవారు ఉన్నప్పటికి వారికి స్థానిక పరిశ్రమలలో ఉద్యోగావకాశాలు కల్పించకపోవడం శోచనీయంగా ఉన్నదని సభకు అధ్యక్షతవహించిన రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం నవాజ్‌ఖాన్‌వివరించారు

రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎం ఎ రషీద్, సిబ్బంది సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ రామశర్మ, సహాయ కార్యదర్శి శ్రీ అహ్మద్‌ఖాన్, కె.మహ్మద్ సి గోపాలస్వామి తదితరులు ప్రసంగించారు.

మరో సంవత్సరంపాటు మహిళా కళాశాలలలో పి. యు. సి. తరగతులు

అధికారులకు రహమతలీ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 15

మరో సంవత్సరంపాటు నగరంలోని కొన్ని మహిళా కళాశాలలో పి యు సి తరగతులు కొనసాగించాలని మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ ఎస్ రహమత్‌అలీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

ఈ సంవత్సరం అధిక సంఖ్యలో బాలికలు ఉస్మానియా మెడికల్ పరీక్షలో ఉత్తీర్ణులయినారని, వారు పి యు సి తరగతులలో చేరవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

అయితే పి యు సి లో చేరదలచిన ఈ బాలికలు ఉస్మానియా విశ్వవిద్యాలయం సమీపంలోని మహిళా కళాశాలలోనో లేదా సికింద్రాబాద్‌లోనో చేరవలసి రావడంవల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, పైగా సికింద్రాబాద్ కళాశాలలో మగవారు చదువుకుంటున్నారని ఆయనవివరించారు.

మెడికల్ ఉత్తీర్ణులయిన విద్యార్థినులు కొత్తగా ప్రారంభించిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో చేర్చుకోవడానికై అధికారులు అనుమతించిన పక్షంలో వారు వస్తామనని అయితే ఇంటర్‌మీడియట్ రెండు సంవత్సరాలకోర్సు ఒక సంవత్సరంలో పూర్తిచేయడం సాధ్యం కాదని ఆయన చెప్పారు

ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళా కళాశాల, వనితామహా విద్యాలయ, ఆర్.బి.వి ఆర్ మహిళా కళాశాలలో ఈ సంవత్సరంకూడా పి యు సి తరగతులు నిర్వహించాలని ఆయన కోరారు

డిచ్‌పల్లి గ్రామంలోని రామాలయంలో చోరీ

డిచ్‌పల్లి, జూన్ 15

నిజామాబాద్‌కు 10 కి॥ మీటర్ దూరంలో గల డిచ్‌పల్లి గ్రామంలోని శ్రీ సీతారామదేవాలయంలో ఈ నెల 7 వ తేదీన రాత్రి చోరులు ప్రవేశించి గర్భగుడిలోని గంటలు, రాగి ఉత్సవ మూర్తులు సీతా రామ, ఆంజనేయుల శిలగోపములతో సహా మొత్తం దాదాపు 1500 రూపాయల విలువగల వస్తువులను అపహరించారు.

ఈ సంబంధంగా పోలీసులు విచారణ సాగిస్తున్నారు.

ఇంగ్లీషు బోధనాధ్యాపక స్కూళ్లలో ప్రవేశాల రద్దు

జంటనగరాలలో పాఠశాలలు తెరిగి తెరవడంతో తలిదండ్రుల పరుగులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 15

పాఠశాలలను నిన్నటితిరి తెరవడంతో బడిపిల్లలకు మరో విద్యాసంవత్సరం ప్రారంభమైంది ఒకసారి తలిదండ్రులు తమపిల్లలను బడిలో చేర్చేవిషయమై పరుగులు ప్రారంభించారు ఎచటనచ్చిన పాఠశాలల్లో ప్రవేశాలుకలిస్తాయో లేదోనన్ని ఆందోళనతో పరోసారిమొదలైంది.

ఏడవతరగతి సామాన్య పరీక్షా తేదీలను ప్రకటించడంలో ఆలస్యం కావడం వల్ల పాఠశాలలను తిరిగి తెరిచే రోజు సాధారణంగా ఉండవలసిన అనుకి ఈసారిలేదు

ఏడవతరగతి ఫలితాలను ఇప్పుడు ఆయా పాఠశాలలకు పంపారు ప్రవేశం కోరుతూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం నుండిమొదలుతుంది ప్రవేశంకోసం తలిదండ్రులుచేసే రకరకాల ఒత్తిడులకు పాఠశాల అధికారులు తట్టుకోగలరు

జంటనగరాలలో ఉన్న కొన్ని పాఠశాలలను సందర్శించి అధికారులతోనూ తమపిల్లలను బళ్ళలోచేర్చే తలిదండ్రులతోనూ మాట్లాడినతర్వాత ఎవరికైనాకలిగే అభిప్రాయం ఆంగ్ల బోధనా భావగల పాఠశాలలో తమ పిల్లలను చేర్చాలన్న కుతూహలం ఏటేటా పెరుగుతున్నదని. ఇంగ్లీషు బోధనా భావ గల పాఠశాలలు అనేక ప్రయివేటు యాజమాన్యాల క్రింద ఉన్నవి వీనిలో కొన్ని ప్రభుత్వ సహాయం పొందుతున్నవి. మరికొన్నిపొందడంలేదు ప్రవేశాల ఒత్తిడి ఈ పాఠశాలలపైన అధికంగా ఉన్నది

తరతరాల నుండి ప్రఖ్యాతి వహించిన ఇంగ్లీషు బోధనా భావగల పాఠశాలలు ఉన్నత ప్రమాణాల విషయంలో కల్చిత ప్రజలని అనుసరిస్తూ ప్రజాదరణను పొందడం వల్ల వానిమీద ప్రవేశాల ఒత్తిడి అధికంగా ఉండటం సహజమే అయితే గత రెండు మూడు సంవత్సరాలలో జంటనగరాలలో అనేకమంది ఇంగ్లీషు పాఠశాలలు వెలిశాయి. బడిపిల్లల తలిదండ్రులు అధిక ప్రాధాన్యత పాఠశాలలు కూడా ఏదేమైనప్పటికి పొందుతున్నాయి సవ్యక్త పోయినా మనకు నచ్చిన పిల్లలను చేర్చించాలనే పాఠశాలల్లో సంతుల్ దినదినానికి అధికాలం విద్యా ఉన్నదని ఒక పాఠశాల చెందుతు యడు అన్నాడు

ఇదిలా ఉంటే కొత్తగా ఇంగ్లీషు పాఠశాలలను స్థాపించే ప్రవృత్తిని పోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించినది ప్రస్తుతగానీ ప్రభుత్వం ద్వారానే ఇంగ్లీషు బోధనాభాషపాఠశాలల ఇక చెరిగేఅవకాశంలేదనిచెప్పినప్పుడుఒకవ్యక్తిఆశ్చర్యంతో ఆశ్చర్యాన్ని ప్రకటించాడు ప్రభుత్వ సంకల్పంపట్ల విస్మయాన్ని ప్రకటించాడు ఏదేమైనా ఇంగ్లీషుమీడియం పాఠశాలలోనే పిల్లలను చేర్చాలన్న పట్టుదల తగవరిచాడు

ఇంగ్లీషుబోధనాభాష పాఠశాలల గుణాలను గోరంతలు కొండంతలుగా వర్ణిస్తూ "ఉద్యోగం సాధించడంలో" ఇంగ్లీషు మీడియంలో చదివినవారికున్న సదుపాయాలూ, సౌకర్యాలు మిగతా వారికుంటాయా? అని ఈ విలేకరిని ఆయన ప్రశ్నించాడు

ఇంగ్లీషులోనే తమ పిల్లలకు చదువు చెప్పించాలనుకున్నతలిదండ్రులను ప్రయివేటు పాఠశాలలచుట్టూ తిరిగేటట్లు ప్రభుత్వం బలవంతంచేసున్నదనీ ప్రయివేటు బళ్ళలో విపరీతమైన ఫీజులు వసూలు చేస్తున్నారని ఒకాయన విర్రాడు

ప్రయివేటు బళ్ళలో వసూలుచేసే ఫీజు మొత్తాలు అధికంగా ఉంటున్నాయన్న విర్రాడులు తలిదండ్రులనుండి వినరావడం ప్రారంభమైంది కొంతకాలంగా తమ పిల్లలను ఇటువంటి బళ్ళకుపంపుతున్న వారుకూడా ఇలాంటి విర్రాడులుచేస్తున్నారు

ఒక తెలుగు మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. ఇంగ్లీషు మీడియం పాఠశాలలపై పెరుగుతున్న మోజువల్ల తీవ్ర అసంతృప్తిని ప్రకటించాడు ఏ నాటికైనా మాతృభాషలో విద్యాభ్యాసం జరగాల్సిందేనని ఆయన బిచ్చితంగా ప్రకటించారు

"మరికొన్ని ఇంగ్లీషు మీడియం పాఠశాలలను తెరిస్తేనేం" అని విద్యాశాఖాధికారిని ఒకరిని ప్రశ్నిస్తే. "ఈ దోరణిని ప్రోత్సహించరాదనేది ప్రభుత్వ విధానం" అని చెప్పాడు

ప్రభుత్వ పాఠశాలల్లో, ఏవో కొన్నింటిలో తప్ప ప్రవేశాలకు ఒత్తిడులు లేవు ఎవరికైనా సరే ప్రవేశాన్ని నిరాకరించరాదనేది ప్రభుత్వ పాఠశాలల విధానంగా ప్రకటించారు

జంటనగరాలలో మొత్తం 750పాఠశాలలున్నాయి వీనిలో 87ప్రభుత్వ సహాయం పొందుతున్న ప్రయివేటు పాఠశాలలు, 18ప్రభుత్వ సహాయం పొందని ప్రయివేటు పాఠశాలలు. ప్రభుత్వసహాయం పొందని ఈ వద్దెనిమిది పాఠశాలల్లో బోధనాభాష ఇంగ్లీషే

హాంకాంగ్ నుండి అమెరికా దిగుమతులపై ఆంక్ష సడలింపు

హాంకాంగ్ జూన్ 15 (రాయిటర్)

హాంకాంగ్ నుండి అమెరికాకు సరకులను ఎగుమతిచేసే వాణిజ్య సంస్థలు తమ సరకుల ప్రవాహంను వచ్చినకిటాపిని ఇకముందు రద్దుపు చేయనవసరం లేదు

18 సంవత్సరాలనుండి అమలులో ఉన్న ఈ నిబంధనను అమెరికా తొలగించినట్లు ఇక్కడి ప్రకటించారు

హాంకాంగ్‌లోని టెక్స్‌టైల్ వాణిజ్య పరిశ్రమల అధికారి ఈ విషయంచేసూ నిన్న ఢిల్లీ నుండి ఈ ఆదేశాన్ని అమలులోకి వచ్చినట్లు తెలియజేసారు

కరీంనగర్‌లో రాష్ట్రసమాచార మంత్రి పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)
కరీంనగర్, జూన్ 15

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. జానుదేవరావు ఈ నెల 17వ తేదీన వరంగల్‌నుండి ఒక్కరోజు పర్యటించడానికై ఇక్కడకు వస్తారు అదేదినం పట్టణంలోని అధికార అనధికారులను మంత్రి కలుసుకుంటారు అదేరోజు జిల్లా రేడియో టెక్నీషియన్ సమావేశంలో ప్రసంగిస్తారు.

ఆ సాయంత్రం ఏర్పాటు చేసిన పాంతీయ కార్యక్రమంలో మంత్రి పాల్గొని రాత్రి ఇక్కడ బసచేస్తారు

మరుసటి ఉదయం బయలుదేరి మంత్రి నిజామాబాద్ వెళ్తారు

ఫిలిప్పైన్స్ మాజీ అధ్యక్షుడు గార్సియా మృతి

మనిలా, జూన్ 15 (రాయిటర్)

ఫిలిప్పైన్స్ మాజీ అధ్యక్షుడు కార్లోస్ గార్సియా గుండెపోటువల్ల నిన్న మృతి చెందారు. ఆయన వయస్సు 74 సంవత్సరాలు.

మూడు రోజుల క్రితం గార్సియా రాజ్యాంగ సదస్సు అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

విలీనీకరణకు పి. ఎస్. పి. ఆమోదంపట్ల ఎస్.ఎస్.పి నాయకుని హర్షం

కోయంబత్తూరు, జూన్ 15 (యు.ఎస్.ఐ.)

ఉభయ సోషలిస్టు పార్టీల విలీనీకరణకు సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదం ప్రకటించడంపట్ల ఎస్. ఎస్. పి. తమిళనాడు శాఖ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. చిన్నదొరై నిన్న ఆశాభావం వెలిబుచ్చారు.

విలీనీకరణ ప్రతిపాదనకు ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదం పట్ల శ్రీ చిన్నదొరై హర్షం ప్రకటించారు.

తమిళనాడు విధానసభలో డి. ఎం. కె. నాయకత్వంలోని ఐక్య సంఘటనలో సభ్యత్వంకల పి.యస్.పి., కొత్త సోషలిస్టుపార్టి అవతరణతో ప్రతిపక్షంగా మారకలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

ఖాజీపూర్‌లో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

మెదక్ జూన్, 14

దుబ్బాక పంచాయతీ సమితికి చెందిన ఖాజీపూర్ గ్రామాన్ని గత శనివారంనాడు రాష్ట్ర చిన్ననీటి పారుదలశాఖ మంత్రి శ్రీ పుట్టపా తంగిరెడ్డి సందర్శించారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి నరసింహారెడ్డి, సిద్దిపేట పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకటగోపాల్‌రెడ్డి ప్రభృతులు పాల్గొంటారు ఉన్నారు

పరిసర గ్రామాలకు చెందిన దాదాపు 7 వేల మంది ప్రజలు ఊరు పొలిమేరవద్ద మంత్రిని కలుసుకుని పూలమాలలువేసి ఊరేగింపుతో గ్రామంలోనికి తీసుకుని వెళ్లారు

గ్రామంలో నిర్మించిన గాంధీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఆ తర్వాత గ్రామంలోని వీధి దీపాలకు ప్రారంభోత్సవం చేసారు.

ఆ తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు

జంగంవల్లి గ్రామ సర్పంచ్ శ్రీ మాధవరెడ్డి అతిథులకు స్వాగతంచెప్పారు.

దుబ్బాక పంచాయతీసమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 60 వేల రూపాయల వ్యయంతో గ్రామంలోని చెరువుకు మరమ్మతు పనులు చేస్తున్నందుకు తమ హర్షం ప్రకటించారు తలా విగిపోతే ఉన్నత పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

సిద్దిపేట పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకటగోపాల్‌రెడ్డి సిద్దిపేట రెవిన్యూ అధికారి పాల్గొంటారు.

మెదక్ జిల్లాలోని హరిజనులకు ప్రభుత్వం అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నదని జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ నరసింహారెడ్డి తెలియచేసూ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం త్వరలో పూర్తి చేయడానికై అవసరమైన నిధులను మంజూరు చేయడానికి హామీ ఇచ్చారు

ఒకటిన్నర కోట్ల రూపాయలు హరిజనోద్ధరణకై ఈ సంవత్సరం వివిధ కార్యక్రమాలలో వ్యయం చేయడం జరిగిందనీ, ప్రజలు తమ సమస్యలు నివారించుకోడానికై క్రమపద్ధతిలో ప్రభుత్వానికి తెలియచేసుకునే హక్కుఉన్నదనీ మంత్రి తమ ప్రసంగంలో వివరించారు.

శ్రీ ఎమ్ లక్ష్మారెడ్డి వందనసమర్పణ చేసారు

ఆ తర్వాత సినిమా ప్రదర్శన ఏర్పాటు చేసారు

యూత్‌క్లబ్ ప్రారంభోత్సవం

ఆ తర్వాత ఖాజీపూర్‌లో నూతనముగా స్థాపించిన "నవజ్యోతి యూత్‌క్లబ్"కు మంత్రి పుట్టపోతంగిరెడ్డి ప్రారంభోత్సవంచేసూ యువకులందరు గ్రామాభివృద్ధికై సమష్టిగా కృషిచేయాలని సలహా చెప్పారు

శ్రీ ఎమ్ లక్ష్మారెడ్డి అధ్యక్షుడుగాను, శ్రీ కె కిషోరెడ్డి కార్యదర్శిగాను మరో 13 మంది సభ్యులను కార్యవర్గానికి ఎన్నుకున్నారు.

స్వస్తిక్
క్లీఫ్యూమ్డ్
ఎంత్ ఆయిల్
మెత్తగా గ కేశములనైనా
వాటిని రోజూ
దువ్విసట్లు ఉంచ్విసవి
ఒత్తుగా, అందమైన కేశము!
ఆరోగ్యమైన, సువాసనగల కే.
లోజంతా దువ్విసవి దువ్విసట్లుగా
స్వస్తిక్ కెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
ధర్మమా అని.
3 సైజుల సీసాలలో లభిస్తోంది.
స్వస్తిక్ ఆయిల్ మిల్స్, బొంబాయి

మేము
ధనమును
చైతన్యవంతం
చేస్తాము!

ఆంధ్ర బ్యాంకు మీ ధనమును చైతన్యవంతంగా చేసి వృద్ధి పొందునట్లు చేస్తుంది.
నిరుపయోగంగా పడిపుండే ధనం అర్థరహితం. మీరు మీ ధనమును పొదుపు చేసుకొనుటకు ఆకర్షణీయమగు పద్ధతులు మా సంస్థలో కలవు. పొదుపు చేసుకునేవారికి పన్నుల మినహాయింపు సౌకర్యములుకూడ కలవు. పొదుపుచేయడంవలన దేశసేవ చేసిన వారవుతారుకూడా. మీరు వ్యవసాయ పరిశ్రమదారులైనా, సాంకేతిక నిపుణులైనా మేము పద్ధతిలో ఋణములిస్తాము. మరి వీ ఇతర సౌకర్యాలు కావలసినా, దయచేసి మాతో సంప్రదించండి.
ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక

మోటర్ రాకి మోడల్-71

ఫ్రీక్వెన్సీ. 4 బ్యాండ్ ఆల్ వర్లడ్, 5 నం: గ్యారంటీ, అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్ మధురమైన శబ్దం. నెలకు రు: 5/-ల వాయిదాలపై లభిస్తుంది.



నేడే వ్రాయండి:

ROCKY CO.
10/84. old Rajendra Nagar
NEW DELHI

వెనుకబడినతనం ప్రతిపదికగా కొరత పదార్థాల కేటాయింపు

కేంద్రప్రభుత్వానికి రాష్ట్రబోర్డు అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 15

రాష్ట్రాలకు, కొరతపదార్థాలను కేటాయించే విధానాన్ని వెనుకబడిన రాష్ట్రాలకు అధికప్రాధాన్యత ఇస్తూ తగు రీతిగా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మన రాష్ట్రప్రభుత్వం అభ్యర్థించింది.

స్టీయిల్స్ ఇనుము, జంకు, వాక్స్ గ్రాఫైట్ కొన్ని మొదలైన కొరత పదార్థాలను రాష్ట్రాలకు ప్రమాణం ప్రకారం అవి పరక వినియోగించుకున్న పరిమాణం బట్టి, ఈ పదార్థాలనుపయోగించే పరిశ్రమల సంఖ్యనుబట్టి కేటాయిస్తున్నారు. ఇదివరకు వెనుకబడిన రాష్ట్రాలకు కొంతలాభం నంపల్ల మనరాష్ట్రానికి కొంతలాభం కోటా వస్తున్నది. ఈ పద్ధతి వెనుకబడిన రాష్ట్రాల కేంద్రప్రభుత్వం అభివృద్ధిచెందుతున్న కొరత ఏదాయాలకలుగకుండా వెనుకబడిన రాష్ట్రం ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని భావిస్తున్నది.

రాష్ట్రపరిశ్రమల రాష్ట్రస్థాయి సలహా సంఘం సమావేశంలో తీరుపతిలో సమావేశంలో పరిస్థితిని సమీక్షించినప్పుడు ఈ విషయాన్ని సౌకర్యంగా అభివృద్ధిచెందుతున్న కొరత వనరులకు కూడా వెనుకబడిన రాష్ట్రం ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని పరిశ్రమల శాఖామంత్రి శ్రీ అనిల్ డే చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి. మాధవరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు

మూడు మాసాలకోసారి సమావేశం ప్రాతినిధ్యతని విరమించి, దీనికి దానిని ఆంధ్రకష్టే నికరమైన ఒకరకమ పరిశ్రమల ప్రదేశ్ రాష్ట్రానికు విక్రయించ అభివృద్ధి ఈ చర్య రైల్వే అధికారు వలసిందిగా స్థరించింది. స్థానిక పారిలను కార్పొరేషనే దానిని విక్ర

మా విశాలానికి చిన్నతరహా పరిశ్రమల శ్రీ జి. వి. వెంకన్న అధ్యక్షుల హించారు. రాష్ట్రంలోని అనేక మంది పరిశ్రమ ముఖులతో బాటు, వాణిజ్య పరిశ్రమల శాఖడైరెక్టర్ శ్రీ నరేం ఎలూరర్, కార్యదర్శి శ్రీ అనిల్ డే చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి. మాధవరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు

పాలెంలో మృతులకుటుంబాలకు ఇజినేపల్లి సమితి పరామర్శ

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్, జూన్ 15

వనపర్తి తాలూకా పాలెంగ్రామంలో గతనెల 25వ తేదీన జరిగిన లారీప్రమాదంలో మృతిచెందినవారికుటుంబాలవారికి, గాయపడిన వారి సహాయార్థమై ఇటీవల బిజినేపల్లిపంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. సుధాకర్‌రెడ్డి 500 రూపాయల పరామర్శ ప్రకటించారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు
మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
15.6.71

తెల్లజొన్నలు	90-00	105-00
దప్పిళ్ళు	88-00	90-00
పప్పు	80-00	82-00
పసుపు	85-00	135-00
కందులు	115-00	120-00
ఎర్రకందులుచిన్నవి	100-00	110-00
పెసలు	115-00	120-00
మినుములు	160-00	170-00
శనగలు	80-00	90-00
ఉలవలు	82-00	83-00
నెల్లెము	108-00	115-00
నల్లెలు	58-00	60-00
తైదలు	58-00	59-00
మక్కజొన్నలు	60-00	62-00
మిర్చి	340-00	425-00
చింతపండు	85-00	150-00
ఎల్లిగడ్డ	80-00	110-00
ఉల్లిగడ్డ	16-00	22-00
గోధుమలు	100-00	105-00
తునుమలు	108-00	110-00
నువ్వులు	235-00	200-00
ఇలాచి పలుకులు		
పెద్దవి	215-00	220-00
అముదాలు	136-00	137-00
పెద్ద కందివప్పు	166-00	168-00
చిన్న కందివప్పు	150-00	155-00
మిరప వప్పు	240-00	250-00
పసర వప్పు	162-00	195-00
శనగ వప్పు	100-00	112-00
సరిశనగ వప్పు	120-00	125-00
దనియాలు	280-00	240-00
ఇలాకాయ	80-00	90-00

నిజామాబాద్‌లో 'శేషప్రశ్న' నాటక ప్రదర్శన

నిజామాబాద్ జూన్ 15

స్థానిక మురళీకృష్ణ కళానిలయం వారు ఇటీవల ఇక్కడ "శేషప్రశ్న" అనే పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు

ఈ నాటకంలో శ్రీయుతులు వై. రాయన్న, భూమిలింగం: జె సత్యనారాయణ, రామారావు కుమారి నునీత నటించారు.

శ్రీ పి శేషబాబు రచించిన ఈ నాటకానికి శ్రీ వై. రాయన్న దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు నిజామాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షత వహించారు శ్రీ వై. ఎస్ ఎల్. ఎన్. మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శ్రీ వి. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు

హింసా చర్యల ప్రతిఘటనకై ప్రజాదళాల ఏర్పాటు

పశ్చిమబంగాల్ పోలీసుల చర్యలు

కలకత్తా, జూన్ 15 (యు. ఎన్. ఐ)

రాష్ట్రంలో హింసాకాండను అరికట్టేందుకై స్థానిక ప్రజలతో ప్రతిఘటన దళాలను ఏర్పాటుచేసేందుకు ఉద్దేశించిన బెంగాల్ పోలీసులు నిమగ్నమై ఉన్నట్టు పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ పి కె బసు నిన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు

ఈ పథకాన్ని మొట్టమొదట హౌరా జిల్లాలో అమలు పరుస్తారని ఆయన చెప్పారు

ప్రజల సహకారం లేకుండా కేవలం పోలీసుల రాష్ట్రంలోని హింసాకాండను అరికట్టడం సాధ్యంకాదని ఆయన స్పష్టం చేసారు

ఉద్రిక్తంగల ప్రాంతాలలో వారం మొదలుకొని శాంతిస్థాపనదాకా ఈ ప్రతిఘటన దళాలను ఏర్పాటుచేస్తారని ఆయన వివరించారు

తిరిగివెళ్లే బంగ్లా కాందిశీకులకు సమితి సహాయం

న్యూఢిల్లీ జూన్ 15 (యు ఎన్ ఐ)

తూర్పుబంగాల్ నుండి వలస వెళ్ళి తిరిగివచ్చే కాందిశీకులకు పునరావాస వసతి కల్పించడానికి ఐక్యరాజ్యసమితి కాందిశీక వ్యవహారాల హైకమిషనర్ నదుద్దీన్‌ఆగాఖాన్ సహాయం చేసారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది

ప్రిన్స్‌ఆగాఖాన్ పాకిస్తాన్ సందర్శించిన అనంతరం జనీవానుండి, ఇస్లామాబాద్ నుండి ఒకేసారి వెలువడిన సంయుక్త ప్రకటనలలో ఈ విషయం పేర్కొన్నారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది

తూర్పుబెంగాల్‌లోని అధికారులతో సంప్రతింపులు జరుపుతూ అవసరమైన చర్యలు తీసుకోడానికి ధాకాలో సమితి ప్రతినిధిని ఉండనివ్వడానికి పాకిస్తాన్ అంగీకరించింది.

యాహ్యాఖాన్‌తో భుట్టో మంతనాలు

న్యూఢిల్లీ, జూన్ 15 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్‌తో శ్రీ జడ్. ఎ. భుట్టో రావల్పిండిలో మంతనాలు జరిపినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించినది

అయితే వారి మంతనాలకు సంబంధించిన వివరాలను మాత్రం పాకిస్తాన్ రేడియో తెలుపలేదు

పాకిస్తాన్‌కు సైనిక సహాయం నిలిపివేయాలని శాంతి మండలి విజ్ఞప్తి

హెల్సింకీ, జూన్ 15 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌కు సైనిక సహాయాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రపంచ శాంతి మండలి అమెరికా, బ్రిటన్, తదితరదేశాలకు విజ్ఞప్తి చేసింది

చేకిముజిబుర్ రహమాన్ విడుదలకు కృషి చేయవలసిందని కూడా శాంతి మండలి ప్రపంచదేశాలకు విజ్ఞప్తి చేసింది.

మానవతా దృక్పథంతో శరణార్థులకు సహాయం చేయాలనీ, వారు తిరిగి తమ స్వస్థలాలకు వెళ్ళేందుకుగాను పాకిస్తాన్ ప్రభుత్వం నుండి వారి ప్రాణాలకు హామీ తీసుకోవాలనీ ఈ విజ్ఞప్తిలో శాంతిమండలి పేర్కొన్నది

బంగ్లాదేశ్ నుండి సైనికులను ఉపసంహరించుకోవలసినదని ప్రజాస్వామ్య పద్ధతులపై ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అధికారాన్ని అప్పగించవలసిందని శాంతి మండలి పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది

రాజకీయ పరిష్కారం వెంటనే కుదురుచేయడం చేకిముజిబుర్‌రహమాన్‌లో చర్చలు జరిపేందుకు యాహ్యాఖాన్ ప్రయత్నించి ఒక తీరు చేయవలసిందని పాకిస్తాన్‌కు సహాయం చేస్తున్న అమెరికా, బ్రిటన్ దేశాలను శాంతి మండలి కోరింది

తూర్పుబంగాల్‌లో మారణహోమానికి వ్యతిరేకంగా ప్రపంచదేశాలనుసమాయత్తపరచడానికి ఆ పాంత ప్రజల పాత్రుత్వ పరిరక్షణానికి కృషిచేయవలసిందని వివిధదేశాలలోని శాంతి సంఘాలకు శాంతి కాముక దేశాలకు ప్రపంచ శాంతి మండలి విజ్ఞప్తి చేసింది

కలరావ్యాధితో బాధపడుతున్నశరణార్థులకుఐక్యరాజ్యసమితిద్వారాను, స్వచ్ఛంద సంస్థలద్వారాను అందిన సహాయం సరిపోదనీ ఆదుపాలెంకు కనీసం 30వేల మూడు డాలర్ల సహాయం అవసరమని వారు అంచనా వేసారు.

ఉద్యోగార్థులను మోసం చేసినవ్యక్తికై గాలింపు

మదురై, జూన్ 15 (యు ఎన్ ఐ)

అనేకమంది ఉద్యోగార్థులను మోసం చేసిన ఎమ్. ఎస్ బాలాజీఅనేవ్యక్తికోసం మదురై పోలీసులు గాలిస్తున్నారు.

బాలాజీ త్రివేంద్రంవాసి తిరునగర్‌లో ఆయనకో కంపెనీకున్నది. కంపెనీకి కేషియర్, క్లర్కులు, టైపిస్టులు కావాలని ప్రకటన చేశాడు అనేకమంది దరఖాస్తు దారులనుండి ఆయన దాదాపు 50,000 రూపాయలు వసూలు చేసుకున్నట్లు తెలిసింది దరఖాస్తుదారులలో ఇటీవల ఒకామెను ఆయన పెళ్ళికూడా చేసుకున్నట్లు తలిసింది. అయితే కొంతకాలంగా బాలాజీ జాడ తెలియకుండా పోయాడు మోసపోయినవారిలో కొంత మంది పోలీసులకు పిర్యాదుచేశారు.

కావలెను

అనుభవంగల టెంచిఫిట్టర్ లేదా పస్టు క్లాస్ ఫిట్టర్ మరియు "వైర్‌పస్ పర్మిట్"తో అనుభవజ్ఞుడైన ఎలక్ట్రిషియన్ దరఖాస్తులు బాక్స్ నెం. ఎ.బి. 17 కేరాఫ్ ఆంధ్రభూమికి పంపవలెను.

(ఆర్-4919)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్‌విప్‌గా రాజ్‌బహదూర్

న్యూఢిల్లీ, జూన్ 15 (యు.ఎన్.ఐ)

అధికారకాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చీఫ్‌విప్‌గా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నిన్న నియమితులైనారు.

పార్లమెంటరీవ్యవహారాలఉపమంత్రులు శ్రీయుతులు కేదారనాథ్‌సింగ్, బి. శంకరానంద లోక్ సభలో పార్టీ డిప్యూటీచీఫ్‌విప్‌లుగా నియమితులైనారు.

పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ టిమ్ మెహతా రాజ్యసభలో పార్టీ డిప్యూటీ చీఫ్‌విప్‌గా ఇకముందు కూడా కొనసాగుతారు.

బంగ్లాదేశ్ పరిణామాలపై పశ్చిమదేశాల ఉదాసీన వైఖరిపట్ల రాజాజీ విమర్శ

మద్రాస్ జూన్ 15 (పి టి. ఐ)

బంగ్లాదేశ్ పరిణామాలపట్ల పశ్చిమ దేశాలు పదర్శిస్తున్న ఉదాసీన వైఖరి తనకు పూర్తిగా అసంతృప్తి కలిగిస్తున్నదని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు

పాకిస్తాన్‌కు సర్వ చెప్పడానికి పశ్చిమ దేశాలు ఇచ్చగించడం లేదని, తూర్పు బెంగాల్‌లో అంతర్యుద్ధం అవి చర్చలు జరపాలని పశ్చిమ పాకిస్తాన్‌పై ఒత్తిడి తేనుకు వస్తే అది భారత దేశాన్ని సంతోష పరిచినట్టు కాగలదేమోనని కూడా పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు కానవస్తున్నదని శ్రీ రాజగోపాలాచారి 'స్వరాజ్య' పత్రికలో వ్రాశారు.

భారత, పాకిస్తాన్‌లకు బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థికసహాయవివరాలు

లండన్, జూన్ 15 (రాయిటర్)

గత సంవత్సరం బ్రిటిష్‌ప్రభుత్వం భారతదేశానికి ఇచ్చిన ఆర్థికసహాయం మొత్తం 4,47,80,000 స్టెర్లింగులుమొత్తంకాగా పాకిస్తాన్‌కిచ్చిన సహాయం 1,08,20,000 స్టెర్లింగులు మాత్రమేనని బ్రిటిష్‌పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంచెబుతూ ఓవర్‌సీస్ డెవలప్‌మెంటు మంత్రి రిచర్డ్‌వుడ్ నిన్న ప్రకటించారు.

1971 జూన్ 30తో అంతమయ్యే సంవత్సరానికి ప్రపంచబ్యాంకు భారతదేశానికి 101 మిలియన్ స్టెర్లింగుల మొత్తం అప్పుగా ఇవ్వడానికి, పాకిస్తాన్‌కు 20 మిలియన్ స్టెర్లింగుల మొత్తం అప్పుగా ఇవ్వడానికి ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు ఆయన ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం క్రింద ఇండియాలో నిర్వహిస్తున్న పరిశోధనకాల విలువ 1,50,00,000 స్టెర్లింగులు కాగా, పాకిస్తాన్‌లోగాని పరిశోధనకాల విలువ 1,00,00,000 స్టెర్లింగులేనని ఆయన అన్నారు.

గుజరాత్ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు భాకర్‌భాయి మృతి

అహమదాబాద్, జూన్ 15 (పి. టి ఐ)

గుజరాత్ మాజీమంత్రి ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు శ్రీ భాకర్ భాయిదేశాయి గుండె పోటువల్ల నేడు ఉదయం మృతి చెందారు

ఆయన వయస్సు 69 సంవత్సరాలు గుజరాత్ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చిమన్‌భాయి పటేల్‌తోసహా పలువురు అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు ఇంకా ఇతరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు.

పురిలో గత ఆదివారం ప్రదర్శించిన ఒక మరాఠీ నాటకంలో ఒక దృశ్యం.

తెలుపు అయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మంటలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు మడమలు, బొబ్బలు దేహముతుద గాయములకు వాడినచో అతి తప్పక నయమగును
తయారీదారులు: మోహన్ ఫార్మసీ, హైదరాబాద్



వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్ ఎం పి అండ్ ఎస్ ఎం పి) క్రింది కేంద్రములకు పతినెల పనున్నారు అపర లోటి తల్లివారు చేహమర్చులు నవా మేహం ఆస్మా, దగ్గు రొమ్ముకానం, నరములు బలహీనత ధాతు బలహీనత జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యులను సంప్రతించి మందులు పుచ్చుకొనండి

పర్యటన కార్యక్రమం

సంప్రదించవేళ: ఉ॥ 8నుండి సా॥ 4వరకు సంప్రతింపునకు ఫీజు రు. 8-00

ప్రతి నెల	బసచేసే ప్రదేశం
9 నుండి 12 వరకు	బొంబాయి- కారదారవసి, మాతుంగా
14	కడప- లాడ్జి ద్వారకా, కలెక్టర్ ఆఫీసు ఎదుటగా
15	కర్నూలు- చంద్రాలాడ్జ, పాత్కు రోడ్
16, 17	హైదరాబాద్-తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్
18	నిజామాబాద్- శాంతి నివాస్, స్టేషన్‌రోడ్
19	వరంగల్- హోటల్ నటరాజ్
20	ఖమ్మం- మైనూర్ కెఫె, బస్‌స్టాండ్ దగ్గర
21	రాజమండ్రి- శాంతినివాస్ మెయిన్ రోడ్
22	తాడేపల్లిగూడెం- శాంతినివాస్.
23	విజయవాడ- మోడరన్ కేఫ్, సామాతంగంబోర్
24	గుంటూరు- ఉడుపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్
25	చీరాల- జీవన్‌లాడ్జి
26	ఒంగోలు- హోటల్ అబిలాషి, మెయిన్‌రోడ్
27	నెల్లూరు- శ్రీ కొమ్మం లాడ్జి, కె ఆర్ వీధి
28	తిరుపతి- హోటల్ ఫిమాన్, రైల్వే స్టేషన్ వద్ద
29	చిత్తూరు- ఎం ఎస్ ఆర్, లాడ్జి, హైరోడ్

Karthikeya Vaidyasalai,
PALANI, (Tamil Nadu).

భారత ప్రభుత్వం పాఠ్య గ్రంథాల ముద్రణాలయం

(పారిశ్రామిక ప్రాంతం) చండీఘడ్-2

మేనేజర్, భారత ప్రభుత్వ పాఠ్యగ్రంథాల ముద్రణాలయం పారిశ్రామిక ప్రాంతం చండీఘడ్-2 వారు దిగువ తెల్పిన పదవులకు తెల్ల కాగితం పైన దరఖాస్తులు కోరుచున్నారు.

దరఖాస్తులు ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోపు మేనేజర్‌కు అందజేయవలెను

1. ఇద్దరు ఆఫ్‌సెట్ మెషిన్‌మెన్లుగ్రేడ్ 1 జీతం: రు: 210-10-290-15-320 ఇబి- 15-425, వయస్సు: 24-35 నం మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు:- (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి మెట్రిక్యులేట్ కోరబడుచున్నది. (2) సింగిల్ డబుల్ కలర్ పని చేసే మిషన్ మెన్‌గా 8 సంవత్సరాల అనుభవం. (3) అపరేషన్ విజ్ఞానం వివిధరకాల ఆఫ్‌సెట్ మిషన్లు నడుపుట వచ్చివుండి ప్రింటింగ్ పనుల ఉన్నత స్థాయి పని చేయగలిగి వుండవలెను

2. ముగ్గురుఆఫ్‌సెట్ మిషన్‌మెన్లు గ్రేడ్ (2) జీతం రు: 175-6-205-7-140-ఇబి-8-280-10-320. వయస్సు:24-35 నం: మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి (2) ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌మిషన్లపైన ముద్రణలో 5 నం: అనుభవం

3. నలుగురు పీడర్లు: జీతం రు. 110-3-131-4-143- ఇబి- 4-155 వయస్సు: 18-28 నం: మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు: (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి: (2) పీడర్/ఆఫ్‌సెట్ ప్రెస్ అసిస్టెంటుగా 3 సంవత్సరాల అనుభవం.

4. ఒక ప్రాసెస్ కెమెరామన్. జీతం: రు: 210-10-290-15-320- ఇబి-15-425. వయస్సు 24-35 నం: మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు: (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష (2) గుర్తించిన ముద్రణా పాఠశాలనుండి వృత్తిలో డిప్లొమా/సర్టిఫికేట్ (3)ప్రాసెస్ కెమెరా పనిలో 5 నం: అనుభవం.

(5) ఒక డార్క్ రూమ్-అసిస్టెంట్: జీతం: రు: 125-3-131-4-143-ఇబి-4-175-5-180 వయస్సు 18-28 నం: మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష (2) 3 సంవత్సరాల ఫొటోగ్రఫీ స్టూడియో పనిలో అనుభవం, విజ్ఞానం (3) అవసరమైన స్టుడియో ఫొటోగ్రఫీక్/ప్రాసెస్‌లలో కెమికల్స్ వుపయోగించు విజ్ఞానం

6. ఇద్దరుఆర్టిస్ట్ రిటచర్స్; జీతం; రు; 370-20-450-ఇబి-25-475 వయస్సు; 18-28 నం; మధ్యవుండవలెను విద్యాయోగ్యతలు; (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైనపరీక్ష (2) ప్రింటింగ్ టెక్నాలజీలో గుర్తించిన పాఠశాలనుండి లిథోగ్రఫీ లిథో ఆర్ట్ వర్క్ రిటచింగ్‌లో డిప్లొమా/సర్టిఫికేట్ (3) ఫొటో-లిథో ఎస్టాబ్లిష్‌మెంట్‌లో 5 సంవత్సరాల రిటచర్‌గా అనుభవం

7 ముగ్గురు అసిస్టెంట్ ఆర్టిస్ట్ రిటచర్స్;జీతం;రు; 260-10-290-15-380 వయస్సు; 18-28నం; మధ్యవుండవలెను. విద్యాయోగ్యతలు; (1) (2) అంశాలకు పైనపేర్కొన్న విధంగాను (3) ప్రముఖ ఫొటో-లిథో ఎస్టాబ్లిష్‌మెంట్‌లో 3నం: రిటచర్‌గా అనుభవం

8 ఒకసీనియర్ ఆర్టిస్టు: జీతం: రు; 370-20-450-ఇబి-25-475. వయస్సు; 21-28నం; మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు; (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను (3)హిందీ ఇంగ్లీషు గురుముఖి మోనో కంపోజింగ్ విజ్ఞానం.

12. ఒక మోనోకాస్టర్ ఆపరేటర్: జీతం: రు: 110-3-131-4-143-ఇబి-4-155 వయస్సు; 18-28 నం: మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు; (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను

13. ఒకమెటల్ మిల్లర్; జీతం; రు; 110-3-131 వయస్సు; 18.28 నం: మధ్యవుండవలెను. విద్యాయోగ్యతలు:(1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి; (2) వృత్తిలో 3నం; అనుభవం (3) ఐ.టి.ఐ సర్టిఫికేట్

14 ఎనిమిదిమంది కంపోజిటర్లు: గ్రేడ్ (2) జీతం రు: 110-3-131-4-143-ఇబి-4-171-ఇబి- 4-175-5-180. వయస్సు: 18-28 నం; మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను ఇంగ్లీషు, హిందీ కంపోజింగ్ విజ్ఞానం అవసరం గురుముఖి, ఉర్దూ, గుజరాతి, మరాఠి కంపోజింగ్‌లో అదనపు విజ్ఞానం కోరబడినది

(15) పదహారుమంది బైండర్లు: గ్రేడు (2) జీతం రు. 110-3-131-4-143-ఇబి-4-155 వయస్సు: 18-28 నం. మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు: (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను

(16) ఒక వర్క్ షాప్ మెషిన్‌మన్ (మెకానిక్) జీతం రు 150-5-175-6-205-ఇబి-7-240-8-280. వయస్సు: 18-28 నం. మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు; (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష హిందీ, ఇంగ్లీషులో పనిచేయు విజ్ఞానం అవసరం (2) వైస్/కమర్షియల్ ఆర్ట్‌లో డిప్లొమా (3) కమర్షియల్ డిజైన్ అండ్ లెటర్ 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం

9. ఒక జూనియర్ ఆర్టిస్టు: జీతం; రు: 250-10-290-15-380 వయస్సు: 21-28నం; మధ్యవుండవలెను విద్యాయోగ్యతలు; (1) (2)కు పైనపేర్కొన్న విధంగాను (3) కమర్షియల్ డిజైన్‌అండ్ లెటర్‌లో 3సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం

10. ఇద్దరు హెలియోఆపరేటర్లు.జీతం; రు: 150-5-175-6-205-ఇబి-7-240-8-280 వయస్సు: 18-28 నం; మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు; (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైనపరీక్ష. కెమిస్ట్రీ ఒకసబ్జెక్టుతో (2) ప్రింటింగ్ టెక్నాలజీ గుర్తించిన పాఠశాల నుండి డిప్లొమా/సర్టిఫికెట్ (3) ఫోటోగ్రఫీలో 3నం; ప్రాక్టికల్ అనుభవం

11 ఒక మోనోకీబోర్డు ఆపరేటర్; జీతం; రు: 175-6-205-7-240వయస్సు: 18-35నం; మధ్యవుండవలెను. విద్యాయోగ్యతలు; (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగివుండవలెను (3)హిందీ ఇంగ్లీషు గురుముఖి మోనో కంపోజింగ్ విజ్ఞానం.

12. ఒక మోనోకాస్టర్ ఆపరేటర్: జీతం: రు: 110-3-131-4-143-ఇబి-4-155 వయస్సు; 18-28 నం: మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు; (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను

13. ఒకమెటల్ మిల్లర్; జీతం; రు; 110-3-131 వయస్సు; 18.28 నం: మధ్యవుండవలెను. విద్యాయోగ్యతలు:(1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి; (2) వృత్తిలో 3నం; అనుభవం (3) ఐ.టి.ఐ సర్టిఫికెట్

14 ఎనిమిదిమంది కంపోజిటర్లు: గ్రేడ్ (2) జీతం రు: 110-3-131-4-143-ఇబి-4-171-ఇబి- 4-175-5-180. వయస్సు: 18-28 నం; మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను ఇంగ్లీషు, హిందీ కంపోజింగ్ విజ్ఞానం అవసరం గురుముఖి, ఉర్దూ, గుజరాతి, మరాఠి కంపోజింగ్‌లో అదనపు విజ్ఞానం కోరబడినది

(15) పదహారుమంది బైండర్లు: గ్రేడు (2) జీతం రు. 110-3-131-4-143-ఇబి-4-155 వయస్సు: 18-28 నం. మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు: (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి (2) నిర్ణీతమైన బోర్డర్స్ యివ్వగలిగి వుండవలెను

(16) ఒక వర్క్ షాప్ మెషిన్‌మన్ (మెకానిక్) జీతం రు 150-5-175-6-205-ఇబి-7-240-8-280. వయస్సు: 18-28 నం. మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు; (1) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష హిందీ, ఇంగ్లీషులో పనిచేయు విజ్ఞానం అవసరం (2) వైస్/కమర్షియల్ ఆర్ట్‌లో డిప్లొమా (3) కమర్షియల్ డిజైన్ అండ్ లెటర్ 5 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం

(17) ఒకఅసిస్టెంట్‌మెకానికల్(మెకానికల్)జీతం: రు. 110-3-131 వయస్సు: 18-28నం; మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు: (1) గుర్తించిన పాఠశాలలో 8వతరగతి: (2) ముద్రణా పరిశ్రమలో (లినో-మోనో టైప్ మరియు కాస్టింగ్ మిషన్లు కాక ఇతర) ఉపయోగించే వివిధ రకముల మిషన్ల విడిభాగాల పేర్లు చదువగలిగిన సామర్థ్యం (3) ముద్రణా పరిశ్రమలో ఉపయోగించే మిషన్ల మెకానిజం తెలిసి మరియు వాటిరిపేరు, నిర్వహణలకు హాజరగుటకు సామర్థ్యం వుండవలెను

(18) ఒక ఎలక్ట్రీషియన్: జీతం రు 125-3-131-4-143- ఇబి-4-175-5-180 వయస్సు: 25-40 నం. మధ్య వుండవలెను విద్యాయోగ్యతలు: (1) గుర్తించిన పాఠశాలలో 10వ తరగతి (2) ఎలక్ట్రిషియన్ వృత్తిలో ఐ.టి.ఐ. డిప్లమా (3) కాంపెటెన్సీ ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ సర్టిఫికెట్ (4) యు జి కేబుల్ పద్ధతితో హెచ్. టి. ఎల్. టి. ఎలక్ట్రికల్ వివిధ టైపుల అమర్చుట మరియు నిర్వహణలో 5 నం: అనుభవం.

(19) ఎడుగురు ఎలెక్ట్రిషియన్స్: (మివన్) జీతం: రు. 75-1-85- ఇబి-2-95 వయస్సు: 18-28నం మధ్య వుండవలెను. విద్యాయోగ్యతలు: (1) గుర్తించిన పాఠశాలలో 8వ తరగతి: (2) కెమికల్స్ పేరు వాయిట చదువుట వచ్చి వుండవలెను (3) ఫొటో లిథో ప్రింటింగ్ ప్రెస్ లేదా ఫొటో ఎంగ్రేవింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ లేదామిషన్‌లూమ్/వైర్ మేకింగ్/కెమెరా సెక్షన్‌లో పని నేర్చి/ఫొటో గ్రాఫిక్ స్టుడియోలో 3 నం: అనుభవం వుండవల

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థలో మార్పునకు అమెరికా వ్యతిరేకత

న్యూయార్క్, జూన్ 15

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్మాణం త్రిపక్ష ప్రాతిపదికపై ఉన్నదని, అది ఏకపక్ష మార్పు చేయటం అమెరికాకు ఆమోదమైనన్న ఆసక్తి కూడా మారగలదనీ ఉన్నత ప్రభుత్వాధికారి ఒకరు అన్నారు. "అంతర్జాతీయ సంస్థ వ్యవహారాల ఉపమంత్రి శామ్యూల్ డిపాల్మా జూన్ ఇలా అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రధాన స్వరూపం స్వయం ప్రతిపత్తితో కార్మికులు, యజమానుల ప్రభుత్వ ప్రతినిధులు పాలౌనే వర్తతి-అలాగే ఉండవలెనని మా ప్రభుత్వం గట్టిగా కోరుతున్నది.

"ఈ సంస్థా నిర్మాణం స్వయం ప్రతిపత్తి త్రిపాక్షికపద్ధతిపై ఈ మూడు వర్గాలూ పాల్గొనవలసి కల్పించేదిగా ఉండవలెనని మా పరకు మేము భావిస్తున్నాము" అన్నారు డిపాల్మా.

"ఇది జీవిత సత్యం. అమెరికా కార్మికుల ఆసక్తి ఎంత ఉందో దానిని బట్టి అమెరికాకు కూడా అంతగానూ ఈసంస్థపై ఆసక్తి ఉన్నది.

ఇందువల్లనే ప్రెసిడెంట్ నిక్సన్ జూన్ 1వ తేదీన వైట్ హౌస్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల సభలో ఇలా నొక్కి వక్కాణించారు. "అమెరికా కార్మికులనుగంత్రనీ పరవేదివిరంగా ఆమార్గంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ పని చేయాలన్న విషయం అమెరికా ప్రభుత్వం అతి ముఖ్యంగా భావిస్తుంది. ఆ మార్గం ఏదంటే దాని త్రిపక్ష రూప నిర్మాణం మారరాదు. ఆ సంస్థ ఆ స్వరూపాన్ని వదలక ఆయా వర్గాల న్యాయం ప్రతిపత్తిని కాపాడాలి అన్న విషయంలో మా ప్రభుత్వం అమెరికా కార్మిక వర్గంతోనూ యజమానుల వర్గంతోనూ ఏకీభవిస్తున్నది."

"ఆ వర్గాల స్వయంప్రతిపత్తిని లేదగొట్టేది ఏది గాని, ఆ విలక్షణతను కాపాడకుండా చేసే ఏది గాని ఆ సంస్థలో మా ప్రయోజనాన్ని దెబ్బతినగలదు ఎందుకంటే మొదట అది అమెరికా కార్మికోద్యమ భావాలపై తనప్రభావం నెరపగలదు గనుక అమెరికా ప్రభుత్వంపై కూడా ప్రభావంగా తన ప్రభావం నెరపగలదు" అని ఉపమంత్రి అన్నారు.

జూన్ 9వ తేదీన ఆరంభమైన ఈ సంవత్సరపు అంతర్జాతీయ కార్మిక సంస్థ మహాసభల ప్రారంభ దశలో పాల్గొన్న [illegible] వచ్చిన మిస్టర్ డిపాల్మా ఒక విలేకరితో ఇలా అన్నారు. నేను అంతర్జాతీయ కార్మిక సంస్థ పథాన దైరెక్టర్ విల్‌ప్రెడ్ జెంట్సుతో మాట్లాడాను. మా అభిప్రాయాలేవో ఆయనకు బాగా తెలుసు."

ఈ సంభాషణలను గూర్చి అమెరికా అధికారి విశదీకరించలేదుకాని, ఈ సంస్థలోని అనేక వైఖరులను గూర్చి అమెరికా ఆందోళనచెందుతున్నదని తెలుస్తున్నది. అవి ఇవి-

—ఈ సంస్థ సమావేశాలలో సుదీర్ఘమైన కాలహరణ కారకమ్ములైన అసంబద్ధ రాజకీయ చర్చలతో దుర్వినియోగం చేయడం అందులో ఒకటి. ఈ చర్చలకు ఈసంస్థ బాధ్యతలతో ఏ మాత్రం సంబంధం లేదు.

—ఈ సంస్థ ప్రచురణలలో కొన్నిపార్టీల అభిప్రాయాలను అవేవో ఆ సంస్థ అభిప్రాయాలే అయినట్టుగా ప్రచురించడం.

—సభ్యులలో ఒక విధమైన పక్షపాత వైఖరి కొనసాగడం-దాని ద్వారా అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏర్పరచిన పథకాలను అమలు పరచడం లేదని కొన్ని ప్రభుత్వాలను స్వేచ్ఛగా విమర్శించడం, మరి కొన్నిటి సంగతి ఎత్తకపోవటం.

— ఈ సంస్థ కమిటీలలో కొందరు సభ్యులు ప్రాతినిధ్య సమస్య, ప్రజాస్వామిక దేశాలకు చెందిన ప్రతినిధివర్గంలో కార్మిక ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు అని కూర్చుండబెట్టడం, స్వేచ్ఛా ప్రపంచ ప్రతినిధులు తాలిసుండి ఆక్షేపిస్తున్నారు. ఎందుకంటే ఏకపక్ష రాజ్యాల ప్రతినిధులలో ఈ వేర్పాటు మరిందరు ప్రభుత్వ ప్రతినిధులను చేర్చడానికి పనికి వస్తుందని వారి ఆక్షేపణ.

ఈ ఆందోళనల మూలంగానే ఆసంస్థ వ్యయంలో తానివ్వవలసిన్న సగంమొత్తం 34 లక్షల డాలర్లను ఇవ్వకుండా ఆపివేయడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్ అంచనా 74 లక్షల డాలర్ల విషయం ఇంకా ఆలోచిస్తూనే ఉన్నది. అమెరికా వంటి ఆ సంస్థలో నాలుగవవంతుగా అంచనా.

ఈ సంస్థ త్రిపక్ష స్వరూపానికి ప్రమాదం కలిగించే వైఖరులను అమెరికా తొలి నుంచీ ఆక్షేపిస్తూనే ఉన్నది. కాని గత సంవత్సరం జూలో రష్యా సోషలిస్ట్ సోవియట్ రిపబ్లిక్ ప్రతినిధి వాసిల్ ఇ ఆస్ట్రోవెంకో ఆ సంస్థ సమావేశ ప్రదాన సంచాలకుడుగా మేనేజింగ్ డైరెక్టరుగా [illegible] ప్రత్యక్ష కారణమని [illegible] డిపాల్మా [illegible] చెప్పారు.

డిపాల్మా ఇలా సమాధానం చెప్పాడు "బాలా పిల్లగా ఉన్న ఈ పరిస్థితి రానురాను ఎక్కువవుతున్నదన్నది నిజే. అయితే సోవియట్ పోరాటి సంస్థలో ఈ పదవికి నియమించటం దానంతటది ఈ సమస్యకు కారణమని నేను భావించడంలేదు ఈ వైఖరికి ఒక నిదర్శనం మాత్రమే.

"ఒక ఎత్తులో జరిగినట్టు [illegible] కాలు, అమెరికాకు ప్రయోజనం [illegible] సంఘటనలలో అది కనబడింది. కొన్ని అపోహలకు ఈ విషయంలో వ్యవహరించినతీరు అమెరికాలో ఆందోళనమరింతగా బయల్పడినది.

"అయితే నేను ఆ నియామకానికి అవసరమైన ప్రాముఖ్యం ఇవ్వడం లేదు. అలా ఎలిగిగా జరిగిన అనేక సంఘటనలు ఇందులో ప్రధానం" అన్నారాయన.

సోవియట్ యూనియన్ దాని మిత్ర రాజ్యాలు 1969 లో ఈ సంస్థలో చేరినా, పునఃప్రవేశం చెసినా అప్పుడు ఈ సంస్థ త్రిపక్ష స్వభావం తలకిందులవుతుంది. స్పష్టంగా అంతకంటే భిన్నవ్యవస్థలు గల ఆదేశాలు ఈ త్రిపక్ష సంస్థలో పాల్గొనాలా లేదా అన్నది తాము నిర్ణయించుకోవాలి అంతేకాని ఆసంస్థ తన నియమ నిబంధనావళిని మార్చుకోవాలనిగాని, ఈ "అల్పసంఖ్యాక వర్గాన్ని" చేర్చుకోవడంకోసం తన నిర్మాణాన్ని మార్చుకోవాలని కోరడం కాని తగదు.

ఇప్పటి ఈసంస్థచేసే పనులు-వర్తమాన దేశాలకు సాంకేతిక సహాయం, ఫ్యాక్టరీలలో ఆరోగ్య భద్రతా ప్రమాణాలను విశ్లేషించడం లాంటివి - ఇతర సంస్థలుకూడా చాలా చేయ వీలున్నదని కూడా అమెరికా ఉపమంత్రి అన్నారు.

ఈ సంస్థలోని విలక్షణత ఏమంటే కార్మికులు, యజమానులు, ప్రభుత్వాలు కలిసి ఈ సమస్యలను సమాలోచించ వీలున్నదిక్కడ" అన్నారాయన.

"కాబట్టి అమెరికా కార్మికులు అసంతృప్తిచెందితే ఈ నిర్మాణంలోని ప్రధాన అస్త్ర ప్రధాన ప్రయోజనం తొలగిపోయిందన్నమాట."

ఏమయినా "అమెరికాజర్నల్ ప్రతిపాదనలకు రొమ్ముసుకాంగ్రెస్" అనుమతించకపోతేనే ఈ సంస్థలో అమెరికా పాల్గొనాలా లేదా అన్న ప్రశ్న ఉదయిస్తుంది- అని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి జాలర్ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 15

నల్లగొండ జిల్లాలోని జాలర్ల పరపతి సంఘాల పథాన తమ సమస్యల రక్షణ పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రులకు ఇటీవల ఒక మెమొరాండం సమర్పించారు.

నల్లగొండలోనిజిల్లా గంగపుత్రసంఘం వారికి గ్రామ పంచాయతీ అధికారులు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారనీ, వారి జీవనోపాధిఅయిన చేపలు పట్టుకునేవృత్తి కొనసాగించుకొనానికై చెరువులన్నిటిని తమకు కౌలుపై ఇవ్వడానికి ప్రభుత్వం శోక్యంచేసుకుని మంజూరు ఇవ్వించాలనీ, తాము సమర్పించిన మెమొరాండంలో కోరారు.

రాష్ట్ర మత్స్యశాఖవారు చెరువులన్నింటిని స్వాధీనపరుచుకుని ప్రభుత్వమే తమకు కేటాయించాలనీ, పై మెమొరాండంలో ప్రత్యామ్నాయంగా కోరారు

ప్రభుత్వాధికారములకు భిన్నంగా గ్రామంలోని సర్పంచ్‌లే చెరువులను బహిరంగముగా వేలము వేయడంవల్ల జాలర్లకు నష్టం కలుగుతున్నదని ఆ మెమొరాండంలో పిర్యాదు చేసారు.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ పారిశ్రామ్యదృశ్య శకటం

హైదరాబాద్, జూన్ 15

ఎరువుల ఉపయోగాలు, వాటిని వాడే విధానం, సమయంగురించి తెలియ పరచడానికి త్రిమ్యదృశ్య పరికరాలు అమర్చిన ఒక శకటాన్ని ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ నెల 11వ తేదీనుండి ఉపయోగించ నారంభించినది. ఈశకటం రాష్ట్రమంతటా తిరిగి పరకులను సమాచారాన్ని అందిస్తుంది. చలన చిత్రాలు ప్రదర్శించడం ద్వారా కర్షకులకు సాంకేతిక సమాచారాన్ని వ్యవసాయ సంబంధమైన సమాచారాన్ని అందజేస్తుంది. భూసార నిర్ణయంచేసి సేనలు ఉచితంగా చేస్తారు. తినిపల రైతుకు వ్యవసాయ శాస్త్ర సంబంధమైన సలహాలు తపు ఇంటి వద్దనే లభిస్తాయి.

రాజకీయ పరిష్కార సాధనకై ప్రపంచ దేశాలకు రే విజ్ఞప్తి

కౌలాలంపూర్, జూన్ 15 [పి టి ఐ]

తగు వ్యవధిలో తూర్పు బెంగాల్‌కు ఒక రాజకీయ పరిష్కారం కుదరనిపక్షంలో భారతదేశం తనఆర్థిక సాంఘిక రక్షణ విషయాలదృష్ట్యా చర్యలు తీసుకోక తప్పదని కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ఏకధాటిగా వస్తున్న శరణార్థులరాకను అరికట్టేందుకు కృషిచేయాలని మలేసియా విదేశాంగశాఖ మంత్రి శ్రీ టుంకు అబ్దుల్ రజాక్ మరి ముగ్గురు ఇతర మంత్రులతో చర్చల సందర్భంగా శ్రీ రే అన్నారు.

ఇప్పటికే భారతదేశానికి 50 లక్షల మంది శరణార్థులు వచ్చినట్లు శ్రీ రే వివరించారు.

తూర్పు బెంగాల్‌లో శాంతిరక్షణ విషయంలో ప్రపంచ దేశాలు కల్పించుకొని వక్షలోభారత తూర్పు సరిహద్దు ప్రాంతంలో పెచ్చుపెరుగుతున్న తీవ్రతర పరిస్థితులను చూడా భారతదేశం భరోసాలేదని ఆయన హెచ్చరించారు.

"ప్రపంచ సమాజం ఈ విషయంలో జోక్యం కలిగించుకొని రాజకీయ పరిష్కారం కుదుర్చనిపక్షంలో మా దేశ సరిహద్దుల రక్షణకు మేము చర్యలు తీసుకోవలసి ఉంటుంది" అని యిక్కడ ప్రధాని చేసిన ప్రకటనను శ్రీ రే పునరుద్ఘాటించారు,

అయితే భారతదేశం ఏ చర్యలు తీసుకోదలుచుకున్నది ఆయన చెప్పలేదు. దీనికి నిర్దిష్ట కాలపరిమితినికూడా ఆయన సూచించలేదు

మొదటినుండి "కరుణాశాస్త్రవధిలో సమస్య పరిష్కారానికి మార్గాన్ని అన్వేషించాలని" మాత్రం ఆయన అన్నారు.

"మా దేశం తీవ్రవాద శక్తుల హస్తగతం కాకుండా నిరోధించడానికి కృతనిశ్చయులమై ఉన్నాము" అని శ్రీ సిద్ధార్థ శంకరరే వివరించారు.

తూర్పు బెంగాల్ రాజకీయ పరిష్కారాన్ని అక్కడి ప్రజలు, మానస సభ్యులతో కలిసి చేయాలని ఆయన వివరించారు.

శరణార్థులను తిరిగి వారి నివాసానికి పంపే ప్రయత్నం చేయడమే ఆ అభాగ్యులకు ప్రపంచ ప్రజలు చేయగల సహాయమని శ్రీ రే చెప్పారు.

శరణార్థుల విషయమై వివరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తరపున ప్రత్యేక దూతగా ఆయన ఇక్కడికి గత ఆదివారంనాడు వచ్చారు.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్‌వారి శ్రవ్యదృశ్య పరికరాలు గల శకటానికి సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ ఎం ఎస్. ఎస్. బహుగుణ ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం చిత్రంలో ప్రాంతీయ సేల్స్ మేనేజర్ శ్రీ పాండే కూడా ఉన్నారు

అలహాబాద్, రాజస్థాన్ హైకోర్టులలో ఐచ్ఛిక భాషగా హిందీ వాడకం

న్యూఢిల్లీ, జూన్ 15 (యు ఎన్.ఐ)

రాజస్థాన్, అలహాబాద్ హైకోర్టులలో ఇంగ్లీషుతోపాటు హిందీభాషను ఐచ్ఛిక భాషగా ఉపయోగించడానికి అనుమతి ఇవ్వాలనే ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ గవర్నర్ల నిపార్సులను రాష్ట్రపతి ఆమోదించారు

అవిధిబిల్లు, కోర్టుల లో దాఖలుచేసే ప్రకటనలు, పత్రాల విషయంలో హైకోర్టులో హిందీవాడకానికి అనుమతించాలనే మధ్యప్రదేశ్ గవర్నర్ ప్రతిపాదనను కూడా రాష్ట్రపతి ఆమోదించారు.

1970-71 సంవత్సరపు హోం మంత్రిత్వశాఖ నివేదికలో యీ విషయాలు పొందుపరిచారు. పైనసందర్భాలలో ఐచ్ఛిక భాషగా హిందీ వాడకానికి అనుమతించాలని, ఇంగ్లీషు భాషనే ఉపయోగించాలను కునేవారు ఇంగ్లీషువాడకాన్ని కొనసాగించవచ్చునని ఆ నివేదికలో చెప్పారు.

హిందీభాషలో తీర్పులు ఉత్తర్వులు జారీచేస్తే వాటి ఇంగ్లీషు తర్జుమాలను కూడా అందచేయవలసి ఉంటుందని నివేదికలో వివరించారు.

హిందీభాషా ప్రచారానికి గత సంవత్సరం గైకొన్న వివిధ చర్యలనుగూర్చి కూడా ఆ ఉత్తర్వులో వివరించారు

"లహరి" సమావేశం

హైదరాబాద్, జూన్ 15

నవసాహితీసంస్థ "లహరి" జూన్ నెల సమావేశం వచ్చే ఆదివారం ఉదయం ఆంధ్రసౌర్వస్వత పరిషత్తు, ప్రాచ్యకళాశాలలో జరుగుతుంది. ఆనాటి సమావేశములో "సాహిత్యాన్ని నేనెందుకు చదువుతున్నాను?" అనే అంశంపై కొందరు యువరచయితలు తమ ప్రసంగ వ్యాసములు వినిపిస్తారు. అనంతరం నాలాగ లహరిలో చలి అనే అలంకారచరచయితలు తమ రచనలు వినిపిస్తారు.

ఈ రెండు కార్యక్రమాలలోను పాల్గొనగోరే రచయితలు మొదటిఅంశంపైఅయిదు అరగంటలకు మించని వ్యాసాలు, రెండవ అంశమైన "చలి" పై అరగంటకుమించని కథ, వ్యాసం, కవిత, స్కెచ్ ఏసాహిత్య ప్రక్రియగానైనా తమ రచనలను ఈ నెల 18వ తేదీలోగా "లహరి" చిరునామాకు పంపవచ్చు.

కేంద్ర ఉద్యోగుల కరువుభత్యం

(1వ పేజీ తరువాయి)

లిక సహాయం మంజూరు చేయాలని ఆయన వివరించారు

తాత్కాలిక సహాయాన్ని, కరవుభత్యాన్ని ముడిపెడుతూ ప్రభుత్వం అనలు సమస్యను గందరగోళపరుస్తున్నదని శ్రీ బెనర్జీ అన్నారు తాత్కాలిక సహాయానికీ, కరవుభత్యానికీ, సంబంధంలేదు. తాత్కాలిక సహాయంతో కరవుభత్యాన్ని ముడిపెట్టరాదని పే కమిషన్ స్పష్టంచేసిన దనికూడా ఆయన చెప్పారు.

అసలు కరవుభత్యం విషయాన్ని పేకమిషన్‌కు ఎందుకు నివేదించారో బోధపడదని కూడాఆయన అన్నారు.

జీవనవ్యయసూచి 229 పాయింట్లకు చేరగానే ప్రభుత్వోద్యోగులకు కరవుభత్యం హెచ్చించవలసి ఉన్నదనీ, ప్రభుత్వం తన వైఖరిని పునఃపరిశీలించుకోవాలనీ శ్రీ బెనర్జీ కోరారు.

ప్రధాని స్పష్టీకరణ

(1వ పేజీ తరువాయి)

ప్కారం ఎప్పుడో కుదిరి ఉండేదని. ఒకొక్క రోజు జాప్యం జరిగిన కొద్దీ సమస్య క్లిష్టతరమౌతున్నదని ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్ కాందిశీకులు స్వగృహాలకు తిరిగి వెళ్లక తప్పదని శ్రీమతి గాంధీ చెప్పారు. అయితే వారిని పాక్ సైనికులు కసాయి కత్తులకు బలికానివ్వమని ఆమె హామీ ఇచ్చారు

విదేశాల నుండి సహాయం అందుతున్నది. అయితే ఇది అవసరమైన దానిలో పదోవంతుకూడా లేదు. ఈసహాయంకన్నా ప్రజాస్వామిక విలువలు మానవ హక్కుల రక్షణను గూర్చే భారతదేశం ఆందోళన చెందుతున్నదని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు

అంతకుముందు జరిగిన చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు 'బంగ్లాదేశ్' విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిశితంగా విమర్శించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఇండియాతక్షణం గుర్తించాలని బంగ్లాకాంగ్రెస్‌సభ్యుడు శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ అన్నారు బంగ్లాదేశ్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైతే సైనికసహాయం కూడా అందచేయాలని ఆయన అన్నారు.

ప్రతిపక్షకాంగ్రెస్ సభ్యుడు శ్రీ గురుపాదస్వామి మాట్లాడుతూ, శరణార్థులరాకవల్ల భారతదేశపు ఆర్థికవ్యవస్థ తారుమారౌతున్నదని, అవసరమైతే సైనిక సహాయంలో యీ సమస్యనుపరిష్కరించవేయాలని అన్నారు

లక్షమంది శరణార్థులకు సైనికశిక్షణ ఆయుధసహాయం ఇచ్చి బంగ్లాదేశ్ పంపించాలని అధికార కాంగ్రెస్‌సభ్యుడు శ్రీదాస్ అన్నారు

భారతదేశం పటిష్టంగా ఉండడం పాకిస్తాన్ విభజన ఇష్టంలేకనే ప్రపంచ [illegible] ఉన్నాయని, శ్రీ [illegible] యాదవ్ అన్నారు.

[illegible] అవలంబించాలని శ్రీ విజయాదేవి కపేర్ అన్నారు.

కావేరి జలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని కోరుతూ 27న ప్రదర్శనలు

తమిళనాడు అఖిలపక్ష సమావేశం నిర్ణయం

మద్రాస్, జూన్ 15 (యు.ఎన్ ఐ)

కావేరి నదీజలాల వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వపు వైఖరిని నిశితంగా విమర్శించారు.

1924 ఒప్పందాన్ని ఉల్లంఘించి మైసూర్ ప్రభుత్వం కావేరినదీ పరివాహక ప్రాంతంలో హేమావతి, ఇతర ప్రాజెక్టుల నిర్మాణాన్ని కొనసాగిస్తుంటే కేంద్రప్రభుత్వం చూచూ ఊరుకుంటున్నదని ముఖ్యమంత్రి విమర్శించారు.

ఈ సంవత్సరం లేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలని సమావేశంలో నిర్ణయించారు నిన్న పార్టీలకు చెందిన తమిళనాడు సంబంధిత ఎన్నికైన పార్లమెంటు సభ్యులందరూ ప్రధాని నివాసం ముందు ప్రదర్శనలు జరిపి, ఆమెకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తారు.

తమిళనాడు ప్రభుత్వం కోరినవిధంగా యీ వివాదాన్ని ట్రిబ్యునల్ పరిష్కారానికి నివేదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

కావేరినదిపై మైసూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న పథకాలన్నిటిని వెంటనే నిలిపివేయాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితాల తయారీకి యోచన

న్యూఢిల్లీ, జూన్ 15 (యు.ఎన్.ఐ.)

బంగ్లాదేశ్ శరణార్థులరాక మూలంగా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా తయారీని నిలిపివేసారని, అయితే కేవలం సరిహద్దుజిల్లాలలో ఈ కార్యక్రమాన్ని నిలిపివేసి మిగతా ప్రాంతంలో [illegible] ప్రకటించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని న్యాయశాఖ సహాయ మంత్రి శ్రీ [illegible] సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

ఏలూరు అగ్ని బాధితులకు సహాయం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జూన్ 16

ఏలూరు పట్టణంలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురిఅయిన బాధితులకు ఎలక్ట్రికల్ కుటుంబాలకు [illegible] పాయల లాన్సిన స్థానికి తహసీల్దారు పంపారు ఈ సందర్భంలో [illegible] సభ్యుడు శ్రీ [illegible] ఎంకటనారాయణ [illegible] సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ పై నిషేధాజ్ఞలకు ట్రిబ్యునల్ ధృవీకరణ

షేక్ అబ్దుల్లా పక్షీయుల కార్యకలాపాలు చట్ట విరుద్ధమైనవిగా రుజువైనవని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 15 (యు.ఎన్ ఐ) (పి.టి.ఐ.)

జమ్మూ-కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం గత జనవరి 12వ తేదీ విధించిన నిషేధాన్ని జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నయ్యద్ మీర్జాబాజిల్‌అలీ నేడు ధృవపరిచారు షేక్ అబ్దుల్లా, మీర్జాఅఫ్జల్, లేగ్, జి ఎం షాల కార్యకలాపాలపై విధించిన నిషేధాన్ని కూడా ధృవీకరించారు

చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) ట్రిబ్యునల్ అధ్యక్షుని హోదాలో సయ్యద్ ఫజల్‌అలీ ప్రభుత్వ ఉత్తర్వులపై నేడు చెప్పిన 97 పేజీల తీర్పులో, ప్లెబిసైట్ ఫ్రంట్‌ను చట్ట విరుద్ధమైన సంస్థగా పరిగణించడానికి తగినంత సాక్ష్యాధారాలు కలవని ట్రిబ్యునల్‌కు పూర్తి నమ్మకం ఏర్పడిందని చెప్పారు.

భారత యూనియన్‌లో కాశ్మీర్ విలీనీకరణ తుది నిర్ణయం కాదనీ, "ప్రజాభిప్రాయ సేకరణ" అనే ప్రతిపాదనకు పాకిస్తాన్ కూడా ఒక పక్షమని ప్లెబిసైట్ ఫ్రంట్ ప్రచారం సాగించినట్టు ట్రిబ్యునల్ పేర్కొన్నది, కాశ్మీరీలే స్వయం నిర్ణయాధికారం హక్కును లభించజేయటానికికూడా ఆ సంస్థ పాటుపడినది. ప్రభుత్వంతెచ్చిన అభియోగాల ఖండనకు ట్రిబ్యునల్ ఎదుట హాజరైనవీక్షకసాక్షి-ఆ సంస్థఅధ్యక్షుడు-పైనచెప్పిన విషయాలను సుస్పష్టంగా ఒప్పుకొన్నారని కూడా ట్రిబ్యునల్ తీర్పులో చెప్పారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌కు పాకిస్తాన్ నుండి సహాయం అందుతున్నదనే విషయం, ఆ సంస్థ తన లక్ష్యాలను సాధించుకోవడానికి దౌర్జన్య చర్యలకు, సంఘ వ్యతిరేక చర్యలకు విధ్వంస చర్యలకు పాల్పడినదనే విషయం రుజువు కాలేదని ట్రిబ్యునల్ తీర్పులో చెప్పారు.

సమితి హైకమిషనర్ ఆగాఖాన్ శరణార్థుల శిబిరాల సందర్శన

కలకత్తా, జూన్ 15 (పిటిఐ)

శరణార్థులు తూర్పు బెంగాల్‌కు తిరిగి వెళ్ళడానికి అవసరమైన పరిస్థితులు నెలకొనగలవనే ఆశన్నాన్నని, యీ సమస్యకు ఒక రాజీ పరిష్కారం కుదరగలదనే ఆశను భావిస్తున్నానని ఐక్యరాజ్య సమితి కాందిశీకుల వ్యవహారాల హైకమిషనర్ ప్రిన్స్ సద్రుద్దీన్ ఆగాఖాన్ అన్నారు

నేటి ఉదయం కిలీ నుండి ఇక్కడికి వచ్చిన ఆగాఖాన్ కలకత్తా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి అనువైన పరిస్థితులను పాకిస్తాన్ కల్పించాలని ఆయన అన్నారు. ఇతరదేశాలచర్యలవల్ల యీ సమస్య పరిష్కారమయ్యేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

తూర్పు బెంగాల్‌లోని చౌదాంగ్, జెస్సోర్, కొమిల్లా వే జి ధాకా సందర్శించానని జనరల్ యాహ్యాఖాన్‌తో కూడా చర్చలు జరిపామని ఆయన చెప్పారు

24 పరగణాలజిల్లాలోని గైటావద్ద ఏర్పాటు చేసిన శరణార్థుల శిబిరాన్ని సరిహద్దు ప్రాంతాలలోని ఇతర శిబిరాలను ఆయన నేడు సందర్శించారు.

గుర్తింపునకై బంగ్లాదేశ్ ప్రతినిధుల విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 15 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని బంగ్లాదేశ్ ప్రతినిధివర్గ సభ్యులు మన దేశానికి విజ్ఞప్తి చేసారు.

నలుగురు సభ్యులుఉన్న ఈ ప్రతినిధి వర్గానికి శ్రీ ఫణి మజుందార్ నాయకులు బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన వివరంగా విజ్ఞప్తి చేసారు

బంగ్లాదేశ్‌ను గుర్తిస్తే బంగ్లా విమోచన సైన్యం మరింత పోరాటితంగాపోరాడగలుగుతారని శ్రీ ఫణి మజుందార్ అన్నారు. ఇండియా మొదట బంగ్లాదేశ్‌ను గుర్తిస్తే మిగతా దేశాలు కూడా వెనువెంటనే గుర్తిస్తాయని ఆయన అన్నారు.

జూలై 8వ తేదీన అనంతపురానికి రాష్ట్రపతి రాక

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం, జూన్ 15

అనంతపురంలో 25 లక్షల రూపాయం వ్యయంతో నూతనముగా నిర్మించిన శ్రీ సత్యసాయిబాబా మహిళా కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేయడానికై వచ్చేనెలలో 8వ తేదీన రాష్ట్రపతి శ్రీ వరాహగిరి వెంకటగిరి ఇక్కడకు వస్తారు రాష్ట్రపతి వెంట శ్రీమతి సరస్వతీగిరి కూడా ఉంటారు.

శ్రీమతి సరస్వతీగిరి మహిళా వసతి గృహానికి ప్రారంభోత్సవం చేస్తారు.

పురపాలక సంఘం వజాన రాష్ట్రపతికి సన్మానపత్రం సమర్పిస్తారు. రాష్ట్రపతి అనేక కార్యక్రమాలలో పాల్గొంటారు

రాష్ట్రగవర్నర్, ముఖ్యమంత్రి, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్, ఇంకా అనేకమంది విద్యావేత్తలు ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

సరిహద్దు గ్రామంపై పాక్ సైనికుల కాల్పులు

కృష్ణగడ్, జూన్ 15 (పి.టి.ఐ.)

కుష్టియా జిల్లాలోని దౌలాగాపూర్ నుండి పాకిస్తాన్ సైనికదళం గత రాత్రి మన గ్రామమైన కుర్మిపారాపై కాల్పులు జరిపినది

గతరాత్రి 8 గంటలకు ప్రారంభించి సుమారు 35 నిమిషాలసేపు పాక్ సైనికులు కాల్పులు సాగించారు

మార్క్సిస్టు నాయకుడు ఓమ్‌కార్ అరెస్టు

వరంగల్, జూన్ 15 (పి.టి.ఐ)

వరంగల్ జిల్లా నరసంపేట తాలూకాకు చెందిన మార్క్సిస్టు పార్టీ ప్రముఖ నాయకుడు శ్రీ ఎమ్. ఓమ్‌కార్‌ను పోలీసులు నిన్న అరెస్టు చేసారు.

1967 మార్చి 6న ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన రెండు హత్యలు, ఐదు బందిపోటు కేసుల సందర్భంలో పోలీసులు ఆయనకై అన్వేషిస్తూ వచ్చారు

ఉప్పరపల్లి సంఘటనల అనంతరం ఆయన అజ్ఞాతవాసానికి పోయారు అజ్ఞాతవాస కాలంలో ఆయన తమ జిల్లాలోని కమ్యూనిస్టు విప్లవకారులతో సంబంధాలు ఏర్పరుచుకొన్నట్టు భావించబడుతున్నది.

బీహార్ అసెంబ్లీనుండి రాజ్యసభ ఎన్నికలలో అధికారకాంగ్రెస్ గెలుపు

పాట్నా, జూన్ 15 (యుఎన్ఐ)

బీహార్ విధాన సభ నుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు గెలుపొందారు.

బీహార్ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. పి శర్మ, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్ ఎన్. సిన్హాల నామాల ఫలితంగా రాజ్యసభకు ఈ ఉప ఎన్నికలు జరిగాయి

ఈ స్థానాలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ దిలకిషోర్ ఎహాద్, శ్రీ బిందేశ్వర్ ప్రసాద్ సింగ్ గెలిచారు

వీలైనంత మంది శరణార్థులకు సౌకర్యాల కల్పన

బీహార్ ముఖ్యమంత్రి ప్రకటన

పూర్ణియా జూన్ 15 (పిటిఐ)

వీలైనంతమంది బంగ్లాశరణార్థులకు బీహార్‌లో సౌకర్యాలు కల్పించగలమని ముఖ్యమంత్రి భోలాపాస్వాన్‌శాస్త్రి చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పూర్తిగా పాటించగలమని కూడా ఆయన చెప్పారు

వియత్నాం యుద్ధం 'న్యూయార్క్' టైమ్స్‌లో రహస్యపత్రాల ప్రచురణ

ప్రభుత్వ ఆదేశాలు ఎలాఉన్నా ప్రజాదృష్ట

Prabhat

ప్రేక్షకుల కోర్కెపై మరిగా ప్రదర్శింపబడుతుంది
8వ వారం
రోజూ ఉదయం 11-30 ఆట
శక్తి శరణాలయ
(కొత్త ఎంటు)
పి. రామారావు, కృష్ణకుమారి
పద్మనాభం, నాగభూషణం.

నేడే చూడండి
అందరికీ మొనగాడు
శోభన్, గుమ్మడి, రాజశ్రీ, భారతి, విజయలలిత, జ్యోతిలక్ష్మి
రోజూ: 2-30, 6-15, 9-30
అప్సర
లాల్‌దర్వాజ, హైదరాబాద్

నేడే చూడండి
శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్
సతీఅనసూయ
అక్కినేని, శారద, కాంతారావు, శోభన్‌బాబు, రాజశ్రీ, మధుమతి, జ్యోతిలక్ష్మి
సాగర్ అంజలి
సుల్తాన్ బజార్, హైదరాబాద్ సికింద్రాబాద్
సంగమ్
ఎయిర్ కండిషన్డ్ - హైదరాబాద్
రోజూ: 2-30, 6-15, 9-30

జూన్ 25తేదీ శుక్రవారం
రోజు విడుదల
తగుళ్ళ ప్రముఖనటులు నటించిన చిత్రం
మధురమైన సంగీతం మనోహరమైన
వినోదంతో నిండిన సాంఘిక గాథ
లలిత కళామందిర్ వారి
'మర్యాద'
(ఈస్మన్ కలర్)

రథం
జి. ఆనంద్‌జీ
స్కైలైన్
బషీర్‌బాగ్
సంగీత్
ఎయిర్ కండిషన్డు
సికింద్రాబాద్
క్వాన్ ఫిలిప్స్ రిలీజ్

నేడే చూడండి
కళాబంధు సమర్పించు సాహస రంగం.

కమల్-హైదరాబాదు
నేడే చూడండి
ఉదయం 11-15 గం.
ఆస్తులు-అంతస్తులు
తా. కృష్ణ, వాణిశ్రీ, రేలంగి, ఎస్. వరలక్ష్మి
పద్మనాభం, విజయలలిత

అప్సర
లాల్‌దర్వాజ హైదరాబాద్
నేడు, రేపు ఉదయం 11-30 ఆట
అత్తగారు కొత్తకోడలు
కృష్ణ, విజయ నిర్మల, సూర్యకాంతం, హరనాథ్, జయంతి, రాజబాబు, రమాప్రభ, సత్యనారాయణ

రహత్
తిరోజూ ఉదయం 10-30గం
వి.ఎ.పి వారి
నవరాత్రి
(కొత్త ప్రింటు)
ఏ. నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి
జగయ్య
[illegible] ప్రత్యేక బస్సు గలదు
[illegible] పైనలు మాత్రం



ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇటీవల స్థానిక శాసన సభ్యులు శ్రీమతి సరోజినిపుల్లారెడ్డి, నగర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణగార్లతో మలక్‌పేట కాలనీలో పర్యటించిన దృశ్యం

'బంగ్లా సమస్య పరిష్కారానికి ప్రపంచరాజ్యాలు పూనుకోకపోతే ఆత్మరక్షణకు ఇండియా చ్యే'

అటావాలో ప్రసంగిస్తూ స్వరణ్‌సింగ్ హెచ్చరిక

న్యూయార్క్, జూన్ 15 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ సమస్య పరిష్కారానికి ప్రపంచ రాజ్యాలు తనకత్వరగా ఏదో ఒకటి చేయకపోతే "మా శేయస్సు రక్షణకు మేమే పూనుకోవలసి వస్తుంది" అని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ హెచ్చరించారు.

బంగ్లాదేశ్ సమస్యపై భారత ప్రభుత్వ వైఖరిని వివరించే నిమిత్తం ముఖ్యమైన దేశాలను సందర్శిస్తూ నిన్న అటావాలోని సందర్శనలో మాట్లాడుతూ శ్రీ స్వరణ్ సింగ్ పైవిధంగా హెచ్చరించారు.

పాకిస్తాన్ సరిహద్దులలో భారత ప్రభుత్వం తమ సేనలను కేంద్రీకరిస్తున్నదనే వార్తలు అవాస్తవికమైనవని ఆయన అన్నారు.

పాక్ ప్రభుత్వానికి బలం చేకూర్చే విధంగా తోడ్పడవలదనీ, ఆ విషయాన్ని పరిశీలించవలసినదనీ ఆయన విజ్ఞప్తి చేసినట్లు కెనడా విదేశాంగమంత్రి పార్స్ అతరువాత చెప్పారు.

పాకిస్తాన్‌కు సహాయం చేసే విషయంపై లోగడ కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయలేదనీ, అయితే కొత్తగా వాగ్దానం చేయడం లేదనీ శ్రీస్వరణ్‌సింగ్ వివరించినట్లుకూడా ఆయన చెప్పారు.

అభివృద్ధిపథకాల అమలుకు సహాయం నిలిపివేయడంద్వారా పాకిస్తాన్ ప్రజలను తుడ్డారను ంచినా, నిరుద్యోగాన్ని పెంచినా ఎవరికి ప్రయోజనం ఉండదని ఆయన వ్యాఖ్యానించారు

భారతదేశం వెళ్ళిన బంగ్లాదేశ్ ప్రజలు తిరిగి స్వదేశం వెళ్ళేందుకు అనువైన పరిస్థితి కల్పించాలనే తాము కోరుతున్నామని ఆయన చెప్పారు.

ఫ్రాంక్ సినేట్రా గాయకవృత్తి విరమణ

హాలీవుడ్, జూన్ 15 (ఎ పి)

ను ప్రసిద్ధ గాయకుడు ఫ్రాంక్ సినేట్రా ఇకనుండి కచేరీలు చేయరు.

చివరిసారిగా నిన్న రాత్రి ఒక పెద్ద సభలో గానంచేసారు సంగీతాభిమానులు ముమ్మారులేచి నిలుచుని హర్షధ్వానాలు చేసారు

కార్యక్రమం ప్రారంభంలో ప్రముఖ హాలీవుడ్ నటిరోసలిండ్ రసెల్ సినేట్రాను పరిచయంచేసూ "ఇరవయా శతాబ్దపు గాయకులందరిలోకి ఉన్నతుడని" కొనియాడారు. అభిమానంతో సినేట్రాను గురించి ఆమె మాట్లాడుతుంటే కంఠం గద్గదమై, నేత్రాలు బాష్పపూరితమైనవి.

'ఐహవ్ గాట్ యు అండర్ మై స్కిన్" "ఐ విల్ నెవర్ స్మైల్ ఎగెయిన్" మొదలైన ప్రసిద్ధమైన పాటలను సినేట్రాగానం చేసారు

సినేట్రా వయస్సు పదేన సంవత్సరాలు వృత్తి విరమణ చేస్తానని సంవత్సరం నుండి ఆయన చెబుతున్నారు. నిన్నటితో విరమణ చేసారు.

భవిష్యత్తులో ఏమిచేయదలచుకున్నదీ ఛలోక్తిగా చెబుతూ "చేయాలనుకుంటున్నవి" చాలా ఉన్నాయి.

అమ్మాయిలను కలుసుకోవడం, మరి ఇంకో మంచి ఇల్లు కట్టుకోవడం..."అని ప్రకటించారు.

ఒకేకాన్పులో జన్మించిన 9 మందిలో మరో శిశువు మరణం

సిడ్నీ, జూన్, 15 (రాయిటర్)

ఒకే కాన్పులో ప్రసవించిన 9 మంది శిశువులో నిన్నరాత్రి మరో శిశువు మరణించగా ఇప్పుడిక ఇద్దరే మిగిలారు

రాత్రి మరణించిన శిశువు అదశిశువు అని రాయల్ ఆసుపత్రి డాక్టర్లు జారీచేసిన బులిటిన్‌లో ఉన్నది. శ్వాస ఇబ్బందివల్ల ఈ శిశువు మరణించిందని డాక్టర్లన్నారు.

కొండపాడులో యువకుని హత్య

(ఆంధ్రభూమి విలేకరి)
విజయపురి, జూన్ 15

దేవరకొండ తాలూకా కొండపాడుకు చెందిన 25 సంవత్సరాల యువకుడు కె. చిన్న వెంకయ్యను ఈ నెల 10వ తేదీన ఎవరో గొంతుపిసికి హత్య చేసారు.

ఆ గ్రామములోని శ్రీతో అక్రమ సంబంధము ఉన్నందువలన ఆమె తాలూకు వారు చంపినట్లు పోలీసు వారు అనుమానిస్తున్నారు.

ఈ కేసును విజయపురి డి. ఎస్. పి. శ్రీ కె. నీలంరెడ్డి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రకాశ్‌చంద్ర శ్రీవాత్సవ, చందంపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఇనాయతుల్లాఖాన్ ప్రభృతులు దర్యాప్తు జరుపుతున్నారు.

అక్టోబర్‌లో ఎ.ఐ.సి.సి. సమావేశాలు

న్యూఢిల్లీ, జూన్ 15 (పిటిఐ)

అక్టోబర్ 8, 9, 10తేదీలలో సిమ్లాలో ఎ.ఐ.సి.సి. సమావేశాలు జరపాలని నిన్న ఇక్కడ సమావేశమైన అధికారకాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం గైకొన్నది.

హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. పర్మార్ ఆహ్వానాన్ని మన్నించి ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

రికార్డుల గల్లంతుపట్ల బీహార్ విధాన పరిషత్తు సభ్యుల ఆందోళన

పాకిస్తాన్‌కు చేరవేసినట్టు ఆరోపణ

పాట్నా, జూన్ 15 (పి.టి.ఐ)

పూర్ణియాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి ముఖ్యమైన రహస్య పత్రాలగల్లం తంపట్ల బీహారు విధానపరిషత్తు సభ్యులు నిన్న తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసారు.

ఆ పత్రాలను పాకిస్తాన్‌కు అందజేసినట్టు ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జగన్నాథసింగ్, ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రేవతి కాంతసిన్హా ప్రశ్నోత్తరాల సమయంలో ఆరోపించారు.

ఈ రికార్డుల అపహరణ కేసులో పాకిస్తాన్ ఏజెంట్లు ఉన్నారేమో ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ రామాత్రేయసింగ్ విజ్ఞప్తి చేసారు.

ఈ విషయంలో సంబంధించిన అధికారులపై చర్యగైకొన్నట్టు ఏపోలీసులేని మంత్రి శ్రీ రామనందన్ సింగ్ సభకు చెప్పారు. అయితే యీ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన తెలియజేయలేదు.

ప్రముఖ మలయాళ సినీనటుడు సత్యన్ మృతి

మద్రాసు జూన్ 15 (యు.ఎన్ ఐ-పిటిఐ)

ప్రముఖ మలయాళ సినీనటుడు శ్రీ సత్యన్ నేడు ఇక్కడ రక్తనం బంధపైన క్యాన్సర్ వ్యాధితో మరణించారు.

పెక్కు జైవిధ్యంగల భూమికలు ధరించిన శ్రీ సత్యన్ నాలుగు కేంద్ర బహుమతులు ఒక రాష్ట్ర బహుమతిని పొందారు. ఆయన తన 20 సంవత్సరాల సినీజీవితంలో 'ఇమ్మిడ్' 'ముదియనాయి పుతన్' 'కదల్పలం' 'వాజ్యే' 'ఆదిమగత' వంటి 150 చిత్రాలలో నటించారు

ఆయన మృతదేహాన్ని విమానంలో త్రివేంద్రం తీసుకువెళ్లారు రేపు అక్కడ అంత్యక్రియలు జరుపుతారు.

అంతకు ముందు ఆయన మృతదేహాన్ని మాంబలంలోని ఆయన స్వగృహానికి తీసుకువెళ్లారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటించడానికై వేలాదిమంది సినిమా అభిమానులు అక్కడికి చేరారు. శ్రీయుతులు ఎం. జి. రామచంద్రన్, శివాజీ గణేశన్, శ్రీమతి సావిత్రి, శారద వంటి ప్రముఖ సినీకళాకారులు ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛాలను ఉంచారు.

ఆయన వయస్సు 56 సంవత్సరాలు ఆయనకు భార్య, ముగ్గురుపిల్లలుఉన్నారు.

మధ్యప్రదేశ్‌కు శరణార్థుల తరలింపు

కలకత్తా, జూన్ 15 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ శరణార్థుల మొదటి బృందాన్ని నేడు కలకత్తానుండి మధ్యప్రదేశ్‌లోని మనా శిబిరానికి విమానంలో పంపించారు.

నిన్న సోవియట్ యూనియన్ పంపిన ప్రత్యేకవిమానంలో ఈశరణార్థులను పంపించారు.

నేడు కనీసం 600 మందిని ఈ శిబిరంలోనికి చేర్చనున్నట్టు పశ్చిమబెంగాల్ పునరావాసశాఖ జాయింట్ సెక్రెటరీ శ్రీ ఏ. కె. దత్తా చౌదురి తెలియజేసారు.

పరిస్థితులు చక్కబడిన తర్వాత తిరిగి తమ దేశం పోవడానికి శరణార్థులుఅంగీకరించారనీ, మనా శిబిరంలోకి వెళ్ళడానికి కూడా శరణార్థులు అంగీకరించారని ఆయన అన్నారు.

అనంతపురంలో శ్రీ గాయత్రీ పీఠాధిపతి గీతోపన్యాసములు

(ఆంధ్రభూమి విలేకరి)
అనంతపురం, జూన్ 15

శ్రీ గాయత్రీపీఠాధిపతి శ్రీవిద్యాశంకర భారతిస్వామివారు దత్తాత్రేయ మందిరములో ఈనెల 16వ తేదీ నుండి గీతోపన్యాసములు ఇస్తున్నారు

వేదములు అపౌరుషేయములనీ, వేదములు ఈ సృష్టికి రాజ్యాంగ చట్టములనీ, ప్రపంచ మతములనే వేదములు బోధిస్తున్నవనీ ఆయన తమ ఉపన్యాసములో తెలియచేసారు

వేదములు సారాంశమే గీతా ప్రబోధమని గీత ప్రపంచ మత గ్రంథమనీ, ఆత్మజ్ఞానము తెలిసినవారికి దుఃఖము లేదనీ, నిష్కామకర్మ చేయుటవలనే మోక్షప్రాప్తి కలుగుననీ ఆయన ప్రబోధించారు దైవత్వము పొందుటకై శ్రీ మార్గమే మంచిమార్గమని తెలియచేసారు

రష్యాలో భారత రాయబారిగా శెల్వాంకర్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 15 (పి టి ఐ)

హనోయిలోని భారత దౌత్యాధికారి డాక్టర్ కె. ఎస్. శెల్వాంకర్ మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ స్థానంలో నియమితులైనట్టు నిన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

మద్రాస్ నుండి వెలువడే "హిందూ" పత్రికకు లండన్ విలేకరిగా పనిచేస్తున్న సమయంలో డాక్టర్ శెల్వాంకర్ దౌత్య వ్యవహారాల సర్వీసులో చేరారు.

ఆయన తన నూతన పదవి బాధ్యతలను త్వరలోనే స్వీకరిస్తారని తెలుస్తున్నది.

నాగేంద్ర విగ్రహ ప్రతిష్ఠాపన

(ఆంధ్రభూమి విలేకరి)
ఏలూరు, జూన్ 15

నవరంగపేటలోవున్న ఆంజనేయస్వామి ఆలయంలో నాగేంద్ర విగ్రహాన్ని శ్రీ బోణంపేరాజు తన కుమారుడు నాగేశ్వరరావు పేరిట నిన్న మధ్యాహ్నం ప్రతిష్ఠించ చేసారు.

శివలింగాన్ని రెండు సర్పాలు చుట్టుకున్నట్టుగా ఈ విగ్రహాన్ని రక్కగా రూపొందించిన శిల్పి మద్రాసు వాస్తవ్యులు శ్రీ ఆచార్య.

బాల చెరువు పద్ధ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 15

విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీకి స్థలం నిర్ణయించిన బాల చెరువు పద్ధ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడానికై 2 వేల ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది

ఈ ప్రాంతంలో ఏ పరిశ్రమలు స్థాపించాలి, ఏయే దశలలో యీ పరిశ్రమలను ప్రోత్సహించాలి అనే అంశంపై సలహాలు ఇవ్వడానికిగాను రాష్ట్రప్రభుత్వం త్వరలో ఒక కమిటీని వీర్పాటు చేస్తున్నది.

కనీసం కొత్తగా నెలకొల్పే ఉక్కు కర్మాగారాల విషయంలోనైనా ముందుగానే ఒక సమగ్ర ప్రకారం అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ పట్టుబడుతున్నది

మొదటి మూడు ఉక్కు కర్మాగారాలను ఏర్పాటు చేసేటప్పుడు అనుబంధ పరిశ్రమలు లేకపోవడంవల్ల కొన్ని ఇబ్బందులకు గురికావలసి వచ్చినది అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని యీ కొత్త ఉక్కు కర్మాగారాల నిర్మాణ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నది

ఈ ప్రాంతం పట్టం తయారు చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వం సర్వే ఆఫ్ ఇండియాను కోరినది.

ఉక్కు కర్మాగారానికి కర్మాగార సిబ్బంది నివాస గృహాల నిర్మాణానికి 10 వేల ఎకరాల స్థలాన్ని సేకరించడానికి జిల్లా కలెక్టర్ చర్యలు ప్రారంభించారు.

ప్రయాణీకులద్వారా చీడలు వ్యాపించకుండా అమెరికా చర్యలు

పి దాసు, జూన్ 15

ఇప్పుడు ఒపుట దేశాలనుంచి వ్యవసాయ సంబంధమైన తెగుళ్ళు అమెరికాలో ప్రవేశించడం అంటే దాదాపు అసంభవమే నవాలి.

అమెరికా వ్యవసాయ శాఖ కార్యాలయాన ఇన్‌స్పెక్టర్లు అమెరికన్ రేవులలో వీటి ప్రవేశాన్ని నిరోధించడానికిఅప్రమత్తంగా కనిపెట్టి ఉంటున్నారు. ఏరకమైన పంటలు తగుళ్లగాని, కీటకాలు గాని దేశంలోకి ప్రయాణీకుల సామాన్లద్వారా ప్రవేశించకుండా వీరు చాల జాగరూకతగా ఉంటారు.

వ్యవసాయ శాఖ పరిశోధన విభాగానికి చెందిన ఈ ఇన్‌స్పెక్టర్లు 1970లో అట్లాంటిక్, పసిఫిక్, మెక్సికో సింధుశాఖ తీరాల రేవులలోనూ ఇతర అంతర్జాతీయ రేవులలోనూ సగటున రోజుకు 129 ఈ చీడలను రాకుండా నివారించగలిగారు.

సంవత్సరంలో మొత్తం 47 వేల తెగుళ్లను నివారించగలిగారు ఇవన్నీ కూడా ముఖ్యమైన నేత్రయాణీకుల సామానులలోను, నౌకలలోను. విమానాలలో రవాణా అయ్యే సరుకులలోనూ, తపాలా ద్వారానూ ఇవి వస్తున్నట్టువారు గమనించి నిరోధక చర్యలు జరిపారు.

వీటిలో కొన్ని గనుక దేశంలో ప్రవేశించినటయితే కోట్లాది డాలర్ల మేరకు విభువగల పంటలను మొక్కలను నాశనం చేసి ఉండేవని ఈ అధికారులు చెప్పారు.

1969లో కంటె 1970లో 25 శాతం అధికంగా నాలుగు ప్రమాదకరమైనపంటల నిర్మూలక కీటకాలను వీరు నిరోధించగలిగారు

1970లో దాదాపు 6 56 000 వ్యవసాయ దినుసులను వీరు పరీక్షించారు. అందే 1965-69 పర్యవసానపు సగటు సాలుసరి దానికి నాలుగింపంతు అధికం. అమెరికాకు వచ్చే పరదేశీయుల సామానులను, విదేశాలనుంచి తిరిగివచ్చే అమెరికన్ల సామాన్లను వీరు ఇందులోనం పరీక్షించారు.

గత దశాబ్దిలో విమాన ప్రయాణాలు విరివిగా పెరిగినందున ఎక్కువగా ఈ నిరోధక శోధనలున్నాయని అధికారులు చెప్పారు.

"1970లో దాదాపు 163 లక్షలమంది ప్రయాణీకులు విమానాలలోవచ్చి అమెరికాలో దిగారు. 1965-69 మధ్య సగటు సాలుసరి సంఖ్యకు ఇది 50 శాతం అధికం. 460, లక్షల పెచిలుకు ప్రయాణీకుల సామాన్లను ఈ ఇన్‌స్పెక్టర్లు పరీక్షించారు. 1965-69 సగటు దానికి ఇది 60 శాతం ఎక్కువ"

అమెరికానుంచి ఇతర దేశాలకు వెళ్లే వ్యవసాయ దినుసులు కూడా కఠిన నిబంధనలకు లోనువలసిందే నౌకలద్వారా పంపే రాష్ట్రాలను అమెరికా దాటివెళ్లే ముందు గట్టి తనిఖీలు గురి చేస్తారు. అమెరికానుంచి ఈ రకమైన వీరలు ఇతర దేశాలకు వ్యాపించకుండా చూడటానికి ఈ తనిఖీలు అవసరం.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 15

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఈ సంవత్సరం కూడా దేశంలో రెండవ స్థానాన్ని నిలబెట్టుకోగలదని ఆశిస్తున్నది.

గత సంవత్సరం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు ద్వితీయ స్థానం లభించినది.

ప్రభుత్వోద్యోగుల 5రోజుల సమ్మె కారణంగా యీ సంవత్సరం కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలులోంచి వరకు కుంటుపడినప్పటికి రాష్ట్రం తమ స్థానాన్ని నిలుపుకోగలదని ఆరోగ్య శాఖామంత్రి శ్రీ అన్సారీ అన్నారు.

శరణార్థులకు బ్రిటన్ సహాయం

లండన్, జూన్ 15

తూర్పుపాకిస్తాన్‌నుంచి వచ్చి ఇప్పుడు ఇండియాలో ఉంటున్న శరణార్థులకు వైద్యసహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నది బ్రిటిష్ ప్రభుత్వం. కలరా నిరోధకమందులూ, విటామిన్లు, సలయిన్ సాల్యూషన్ వంటి వనరం ఇస్తుంది. ఉచితంగా వీటిని సమకూర్చడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

మందులనూ, ఇతర వైద్యోపకరణాలనూ కలరాలనూ త్వరగా పశ్చిమబెంగాల్‌కు పంపడానికి వీలుగా విమానాలను సమకూర్చడానికి సిద్ధమని బ్రిటిష్ ప్రభుత్వం ఆరోగ్య సంస్థకు బ్రిటిష్ ప్రభుత్వం తెలియజేసింది. బ్రిటిష్ ధర్మసంస్థలు మందులనూ ఇతర సరంజామానూ చేర్చే నిమిత్తం రాయల్ వైమానికదళం తాలూకు విమానాలను ఇదివరకే సమకూర్చి పెట్టాయి.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి చేసిన విజ్ఞప్తి నుదుటరించి బ్రిటిష్ ప్రభుత్వం యిదివరకే పౌ 10,00,000ల విలాశం యిచ్చి వున్నది ఆహారాన్ని సమకూర్చేందుకు నిమిత్తం మరో పౌ 7,50,000ల విలాశం యిస్తామని విదేశ అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ వుడ్ ప్రకటించారు. ఇవన్నీకాక పైన పేర్కొన్న సహాయాన్ని ప్రకటించింది బ్రిటిష్ ప్రభుత్వం ఇంకా ఎంత సొమ్ము అవసరమో ఐక్యరాజ్యసమితి తెలియజేసిన తరువాత పరిశీలించి విశాలం ఇచ్చే సంగతిని పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నది బ్రిటిష్ ప్రభుత్వం

మందుల సరఫరా

తూర్పుపాకిస్తాన్ నుంచి భారతదేశానికి వస్తున్న శరణార్థుల బాధలను తగ్గించే నిమిత్తం మందులను వేంతత్వరగా భారతదేశానికి పంపించుతున్నదీ ఆసోసియేషన్ అఫ్ ది బ్రిటిష్ ఫార్మాస్యూటికల్ కంపెనీ వివరించింది

ఇండియాలో కలరావ్యాధి ఎక్కువ కారుండా నిరోధించే నిమిత్తం సలయిన్ బ్రిటిష్ టీకామందు, వ్యాధినిరోధక మందులూ పుష్కలంగా బ్రిటిష్ మందులకంపెనీలవద్ద లభించుతున్నవి.

వెల్‌కమ్ ఫౌండేషన్ జూన్ 21వ 6,00,000 మోతాదుల కలరా టీకామందును "ఆక్సఫామ్"కు సమర్పయ్ చేసింది. రెండు రోజులతరువాత 2 50,000 సెప్టిక్ మాత్రలను సమర్పయ్‌చేసింది ఇది ఈ సంస్థ కనిపెట్టిన వ్యాధినిరోధానికి ఉపయోగపడిన కొత్తమందు.

లండన్‌లోని బార్ల్ అల్ల్ సంస్థవారు 10,000 లు చెక్ మందులనూ, 1 00 000 మోతాదుల కలరా నిరోధక టీకామందునూ వార్ ఆన్ వాంట్ పంపివేసింది. ఈ టీకామందు లండన్ శివార్లలోని లెచెస్‌వామ్‌లోని వెల్‌కమ్ రిసెర్చ్ లాబొరేటరీస్ తయారు చేసింది రెండు సర్ ఇన్‌జెక్టర్‌లను కూడా యీ సంస్థ ఇచ్చింది.

పౌ 4000లు చేసే మాత్రలను థామస్ టెర్‌ఫుల్ అండ్ కంపెనీ లిమిటెడ్ విశాశంగా యిచ్చిందని వార్ ఆన్ వాంట్ ప్రకటించింది.

ముదిరిన కలరావ్యాధి చికిత్సకుబాగా ఉపయోగపడే అదున్నరతప్పుల ట్రాన్స్ ఫ్యూజన్ కిట్‌ను ఆలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్ సమర్పయ్‌చేసింది సేవ్ ది చిల్డ్రెన్ ఫండ్‌కోసం పదిలక్షల మోతాదుల కలరా టీకామందును ఓటాయించినట్టు గ్లాక్సో సంస్థ ప్రకటించింది

27,500 లీటర్ల సలైన్ డ్రిప్, సాల్యూషన్‌లను ఉపయోగించేందుకు ఉపయోగపడే 50,000 పరికరాలనూ తెల్‌వర్త్‌లోని బాక్స్‌టర్ లాబొరేటరీస్ లిమిటెడ్ సమర్పయ్ చేసింది మామూలుగా యీ మందులను విమానాలలో పంపించారు మొదటివాయిదా మందులను జూన్ 5, 6 తేదీలలో లండన్‌నుండి పంపించారు.

ఇంతఎక్కువ కలరా టీకామందును మందులపరిశీలన వెంటనే సమర్పయ్యేయడం ఆశ్చర్యం కలిగించే సంగతే

ఈటీకామందును తయారుచెయ్యడానికి ఆరువారాలకంటే పడుతుంది 2-10 డిగ్రీల సెంటిగ్రేడ్ వుష్ణోగ్రతలో, చీకటి ప్రదేశంలో ఉంచాలి కాని, గడ్డకట్టనివ్వరాదు. తయారుచేసిన రోజునుంచి 18నెలలో ఉపయోగించాలి యీమందును. ఈ కారణాన భారీయుత్పత్తి యీ మందును తయారుచేసే నిల్వచెయ్యడం జరగదు.

సలయిన్ సాల్యూషన్‌ను తయారు చెయ్యడంకూడా ప్రయాసతోకూడినపనే. ప్రపంచంలో అత్యంత కీర్ణపయినకాండి శీకుల సమస్యలలో ఒకటితూర్పుపాకిస్తాన్ కాండిశీకుల సమస్య వారి సహాయానికి యీ ప్రయత్నాన్ని పెద్దపెద్ద పాత్రలలో విమానాలలో ఇండియాకు చేరవెయ్యాలి కలరావ్యాధి ప్రధాన లక్షణాలలో ఒకదాన్ని నిరోధించే నిమిత్తం యీప్రయత్నం తరచు అవసరమవుతూంటుంది. అంటిబయటికి మాత్రలుకూడా ప్రయోజనకరంగానే ఉంటవి.

వెల్‌కమ్‌సంస్థ సమర్పయ్ చేసిన జెట్ ఇంజెక్టర్లు చాలా ఉపయోగకరమయినవి. ఒక్కొక్క జెట్ ఇంజెక్టర్‌లో గంటకు 6,000మందికి వ్యాధినిరోధక మందు ఇవ్వవచ్చు మామూలు సూది, పిచికారీలో అయితే రోజుకు 600 మందికి మాత్రమే యీమందు ఇచ్చే వీలుంటుంది.

ఆకాశవాణి

గురువారం
17-6-1971

హైదరాబాద్-ఏ

405.4 మీ (740 కిలోసై.)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6-00 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలో సై)
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
ఉ॥ 9-45 నుండి సా॥ 5-15 వరకు
42-02 మీ (7140 కిలో సై)
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు
ఉ॥ 6-00 వందేమాతరం, 6-10భ కిరంజని 6-40 వాద్యగోష్ఠినిలయ విద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి కిలే) 7-30 సంస్కృత పాఠం 7-45 లలిత సంగీతం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 బాలావరణ నూతన, ప్రసార సమాప్తి
మ॥ 12-05 చిత్రసీమ 12-20హిందీ పాఠము 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 హెచ్. ఎస్. గురురాజాచార్, గాత్రం 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ నూతన, ప్రసార సమాప్తి

విశాఖపట్నం

822.6 మీ (980 కిలో సై)
సా॥ 6-30 నుండి రా॥ 10-35 వరకు

5-30 ఎల్.రాయన్న: క్లారినెట్ 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడప మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామలక్ష్మి 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 7-30 వాద్యసంగీతం 8-00 జానకి రవిశ్రీ: ప్రసంగం 8-15 రేడియో వాణాహిని 8-30 మీరుకోరిన పాటలు 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రమే) 9-00 ఆంగ్లంలోవార్తలు 9-30 రసమంజరి సాహిత్యకార్యక్రమము 10-00 హెచ్. ఎస్. గురురాజాచార్ 10-20 ఆంగ్లములో వార్తలు 10-35 బాలావరణ నూచన జనగణమన, ప్రసార సమాప్తి

కడప

(888.8 మీ 900 కిలో సై)
సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 6-30 నుండి రా॥ 11-05 వరకు

హైదరాబాద్-బి

817.4 మీ (1580 కిలో సై)
ఉ॥ 6-00 వందేమాతరం 6-10భ కిరంగీతం 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 వి ఆర్ అల్వాలే 7-15 యువవాణి 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 2-00 ఎల్ రాయన్న క్లారినెట్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఎల్ రాయన్న క్లారినెట్ 2-30 సుగంధగీత 3-00 ప్రసార సమాప్తి
5-30 యువవాణి 8-15 వి కె. ప్రభాకర్: పియానో 8-45 హిందీలో వార్తలు 9-00 విల్గానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ

857.1 (840 కి.సై)

విశాఖపట్నం

822.6 మీ (980 కిలోసై)
ఉ॥ 6-00 నుండి 9-00 వరకు
మ॥ 11-45 నుండి 2-30 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం. ప్రసార విశేషాలు 6-10భ కిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 నూతి ముక్తావళి 6-50 పొలంపనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 సంస్కృత పాఠం 7-45 సుబర్ధ సంగీత 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 షేక్ నాజర్ సాహెబ్: నాదస్వరం 9-00 ప్రసార సమాప్తి

11-45 చిత్రతరంగిణి 12-00 ఎమ్. రామలక్ష్మి రంగనాథం: గాత్రం 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 షేక్ నాజర్ సాహెబ్: నాదస్వరం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పనిపాటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ నూతన, 2-01 ఎమ్. రామలక్ష్మి రంగనాథంగాత్రం. 2-30 ప్రసార సమాప్తి

సా॥ 5-30 హైదరాబాద్ వలె 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లముల